
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: Karimnagar, Hyderabad, Rangareddy Circulated to: Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
కరీంనగర్ | సంపుటి 03 | సంచిక: 283 | మంగళవారం | 9 జూన్, 2026

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 9014966169



## నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన భద్రత
- పేపర్ తయారీ నుంచి పంపిణీ వరకు ప్రత్యేక నిఘా
- వాయుసేన సహాయంతో ప్రశ్నపత్రాల రవాణా
- జూన్ 21 వరకు రహస్య ప్రదేశంలో నిపుణుల

02

## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం
- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియా కూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

02






## హార్ముజ్ జలసంధి మూసివేత
- సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్

03



03

## బడులను మూసేకుట్ర
- 27వేల పాఠశాలలను నాలుగు వేలకు కుదిస్తారా?
- సీఎం తీరుపై మండిపడ్డ టీఆర్ఎస్ చీఫ్ కవిత



### వచ్చే 24 నెలలు
# అభివృద్ధికే
## దేశ ఆర్థిక వ్యవస్థకు ఆరు నగరాలే వెన్నెముక



- ఇతర నగరాల సమస్యల ఇక్కడ రాకుండా ప్రణాళికల
- సమన్వయం కోసమే మూడు కార్పొరేషన్లుగా విభజన
- గాజులరామారంలో వంద ఎకరాల్లో బస్ టెర్మినల్
- పేదల కోసం లక్ష ఇండ్ల నిర్మాణం..
- నిధులు తేని బీజేపీ ఎంపీలను నిలదీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మియాపూర్‌లో 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' సభ

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న ఆరు ప్రధాన మహానగరాల్లో హైదరాబాద్ ఒకటని, భవిష్యత్ అవసరాలను దష్టిలో ఉంచుకొని నగర అభివద్ధికి సమగ్ర ప్రణాళికల అమల చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికలతో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. సోమవారం మియాపూర్‌లో నిర్వహించిన ప్రజా పాలన బహిరం గ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

02

## బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి బ్రేక్
- 80 రోజులకు సరిపడా నిల్వల సంస్కరణలతో లక్షల మందికి ఉపాధి
- అర్జెంటీనాలో ఆరు 'క్రిటికల్ మినరల్స్' బ్లాకుల కొనుగోలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



దేశంలో బొగ్గు ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరిందని, దిగుమతులను క్రమంగా తగ్గిస్తూ స్వయం సమద్ధి సాధిస్తున్నామని ంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. బొగ్గు రంగంలో తెచ్చిన సంస్కరణలతో ఐదు లక్షల మందికి ఉపాధి లభించిందని, భవిష్యత్తు అవసరాల కోసం 'క్రిటికల్ మినరల్స్'పై ప్రత్యేక దష్టి సారించామని ఆయన స్పష్టం చేశారు.

02



## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు పంపిణీ
- ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జనార్
- పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

02



02

## ఎబోలాపై అప్రమత్తం
- శంషాబాద్ విమానాశ్రయంలో పటిష్ట నిఘా
- గాంధీ ఆసుపత్రిలో ఇద్దరికి నెగిటివ్
- తప్పుడు అడ్రస్ ఇస్తే క్రిమినల్ సుల
- మంత్రి దామోదర్ రాజనర్సింహ




07

### టీమిండియా
# రికార్డు విజయం
- అఫ్ఘాన్‌ను 300 పరుగుల తేడాతో ఓడించిన గిల్ సేన
- రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే కుప్పకూలిన ప్రత్యర్థి జట్టు
- మానవ్ సుతార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్



## హౌసింగ్ బోర్డులో భారీ భూదందా
- డిప్యూటీ కలెక్టర్‌ను సస్పెండ్ చేసిన సర్కారు
- అక్రమాలకు పాల్పడితే వదిలిపెట్టమన్న పొంగులేటి

03

## కొడుకు, కూతురికి మరణశిక్ష
- భార్యకు జీవిత ఖైదు

02

# రాబోయే 24 నెలల అభివృద్ధి!

- దేశ ఆర్థిక వ్యవస్థకు ఆరు నగరాలే వెన్నెముక
- సమస్యల ఇక్కడ రాకుండా ప్రణాళికల
- సమన్వయం కోసమే\ మూడు కార్పొరేషన్లు
- గాజులరామారంలో బస్ టెర్మినల్
- పేదల కోసం లక్ష ఇండ్ల నిర్మాణం..
- నిధుల తేని బీజేపీ ఎంపీలను నిలదీసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మియాపూర్ ప్రజా పాలన సభలో వెల్లడి



ప్రజానావ, హైదరాబాద్: దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కలకత్తా, చెన్నై, హైదరాబాద్ నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం, ముంబైలో ముంపు, బెంగళూరు, చెన్నై, కలకత్తాల్లో ట్రాఫిక్ సమస్యల తీవ్రంగా ఉన్నాయని, అలాంటి పరిస్థితుల హైదరాబాద్‌లో తలెత్తకుండా అభివద్ధి కార్యక్రమాల చేపడుతున్నట్లు చెప్పారు. మహానగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాల కోసమే నగరాన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించామన్నారు. మున్సిపల్, పోలీసు శాఖల మధ్య సమన్వయం మెరుగుపడేలా పరిపాలనా సరిహద్దులను నిర్ణయించామని వివరించారు. జెండాల, ఎజెండాలకు అతీతంగా నగరాభివద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం అందిస్తున్నామన్నా రు. నగరంలో లక్ష ఎల్ఐజీ, ఎంఐజీ ఇండ్ల నిర్మా ణానికి ప్రణాళిక రూపొందించామని, ప్రజల నివ సిస్తున్న ప్రాంతాల సమీపంలో వీటిని నిర్మించి ఇస్తామన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విడిపించి పేదల గహ నిర్మాణానికి విని యోగిస్తామని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయా ణంతో పాటు ఇందిరా మహిళా శక్తి ద్వారా మహి ళలకు 150 వాణిజ్య స్టాల్స్ టాయించామని, వారిని పెట్రోల్ బంకుల యజమానులగా తీర్చిది ద్దుతున్నామని వివరించారు. హైదరాబాద్‌కు తగిన మౌలిక వసతుల కల్పించే క్రమంలో మెట్రో రెండో దశ పనుల చేపడుతున్నామని ముఖ్యమం త్రి వెల్లడించారు. గాజులరామారంలో సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ నిర్మించనున్నట్లు ప్రకటించారు. వలం మూడు నెలల్లోనే ఈ ప్రాజెక్టు పనుల ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర అభివద్ధి కోసం ంద్రం నుంచి నిధుల తీసుకురావడంలో బీజేపీ ఎంపీల ఎందుకు చొరవ చూపడం లేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిధుల సాధనలో ముందుండాలని సూచించారు. గుజరా త్‌లో సబర్మతి నది అభివృద్ధిని ప్రశంసించే వాళ్లు.. తెలంగాణలో మూసీ నది అభివద్ధిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, ంద్రంలోని పన్నెండేళ్ల బీజేపీ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముప్పై నెలల పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎవరు రాష్ట్రానికి ఎంత అభివద్ధి చేశా రో, ఎన్ని నిధుల తెచ్చారో ప్రజల ముందే తేల్చకుందామన్నారు. రాబోయే 24 నెలల పూర్తిగా అభివద్ధి కార్యక్రమాల అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సభలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మంత్రుల దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేల మల్రెడ్డి రంగారెడ్డి, అరిపూడి గాంధీ, ప్రభుత్వ సలహాదారుల, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారుల, ప్రజల పాల్గొన్నారు.

# ఎబోలాపై సర్కారు అప్రమత్తం!

- శంషాబాద్ విమానాశ్రయంలో పటిష్ట నిఘా
- గాంధీలో ఇద్దరికి నెగిటివ్
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



ప్రజానావ, హైదరాబాద్ : ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమ త్తమైంది. ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయా ణికులపై శంషాబాద్ విమానాశ్రయంలో పటిష్ట నిఘా పెట్టింది. తప్పుడు వివరాల ఇస్తే కఠిన చర్య ల తీసుకుంటామని, ప్రయాణికులతో మాట్లాడేందుకు ప్రత్యేకంగా అనువాదకులను నియమిస్తున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల వివరాల సేకరించి, వారి ఆరోగ్యాన్ని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారుల మంత్రికి వివరించారు. అనుమానితులను వెంటనే గుర్తించి గాంధీ ఆసుపత్రిలో ఐసోలేషన్ లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఇప్పటివర ఇద్దరు అనుమానితుల శాంపిల్స్ ను పుణెలోని ఎన్ఐవీకి పంపగా నెగిటివ్ వచ్చిందని అధికారుల తెలిపారు. ఐసీఎంఆర్ సూచనలతో రెండోసారి డా శాంపిల్స్ పంపామని, మళ్లీ నెగిటివ్ వస్తే డిశ్చార్జి చేస్తామన్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అలసత్వం వద్దని మంత్రి సూచించారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా కిట్లు వచ్చాయని, శాంపిల్ రాగానే పరీక్షల చేసి నివేదిక ఇస్తామని సీసీఎంబీ డైరెక్టర్ వినయ్ నందిరి తెలిపారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని, ప్రజల ఎలాంటి ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. విదేశాల నుంచి వచ్చే కొందరు ప్రయాణికుల తప్పుడు అడ్రస్ ఇస్తున్నారని అధికారుల తెలపడంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. వాస్తవాల దాచిపెడితే ఎపిడెమిక్ డిసీజెస్ చట్టం ప్రకారం సుల నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విషయాన్ని ఎయిర్ పోర్టులోనే ప్రయాణికులకు స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రయాణికులతో మాట్లాడేందుకు ఈఎఫ్ఎల్యూ సహకారం తీసుకోవాలని, ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషల మాట్లాడే సిబ్బందిని ఎయిర్ పోర్టులో మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్య శాఖ, జీహెచ్ఎంసీ, పోలీసుల మధ్య సమన్వయం పెరగాలన్నారు. ఈ సమీక్షలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సంతోష్, డీసీపీ శిల్పవల్లి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ తదితరుల పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో
# చేపమందు పంపిణీ

- ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సజ్జన్నార్
- పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

ప్రజానావ, హైదరాబాద్ : చేప మందు పంపిణీ సంద ర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరి శీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడి గి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తుల వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంప ల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాల నెమ్మదిగా కదులుతు న్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖల ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలా అప్రమత్తంగా ఉండనుంది. భద్రతా చర్యల్లో భాగంగా మూడు ఫైర్ ఇంజిన్లు అందుబాటులో ఉన్నాయి. భారీ జనసందోహం నేపథ్యంలో ప్రత్యేక అత్యవసర సేవలను ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందుల లేకుండా అన్ని సదుపాయాలను అధికారుల కల్పించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప మందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వం తరఫున లక్షకు పైగా చేప పిల్లల ఏర్పాటు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజల భారీగా తరలివ చ్చారు. ఇప్పటి దాదాపు 50 వేల మంది నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. సాయంత్రం 7 గంటల నుంచే క్యూలైన్లలో ఉండనున్నారు. రాత్రి 9 గంటల 1 నిమిషానికి చేపమందు పంపిణీ ప్రారంభంకానుంది.శుభ ముహూర్తం ప్రకారమే చేపమందు పంపిణీని నిర్వాహకుల ప్రారంభించనున్నారు. ఉబ్బసం, ఆస్తమా బాధితుల భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. భద్రత, వైద్య సదుపాయాల, తాగునీటి ఏర్పాట్లతో అధికారుల సిద్ధమయ్యారు. చేపమందు పంపిణీ నేపథ్యంలో నాంపల్లి పరిసరాల్లో ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనల విధించారు.చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు రాత్రి 9 గంటల నుంచి చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రుల పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలి పారు. ఇప్పటి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 25 వేల మంది హైదరాబాద్‌కు చేరుకు న్నారని వెల్లడించారు. చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసి నట్లు సీపీ తెలిపారు. భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సమస్యల రాకుండా ప్రత్యేక చర్యల తీసుకున్నా మని, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపుల అమల చేస్తున్నా మని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వివిధ భాషల్లో సూచనల, సమాచారాన్ని అందిస్తున్నా మని చెప్పారు. హైదరాబాద్‌లో నివసించే వారు రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైతే మంగళవారం వచ్చి చేప ప్రసాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సరిపడా చేప ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచిం చారు. ఎన్జీవో సంస్థల వద్దడా పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ టీమ్స్, మఫ్టీ పోలీసుల, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత, వైద్య సదుపాయాల కల్పించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో భక్తుల పోలీసుల సూచనల పాటించి సహకరించాలని సీపీ కోరారు.

# బొగ్గు ఉత్పత్తి దిగుమతులకు బ్రేక్!

- 80 రోజులకు సరిపడా 189 మిలియన్ టన్నుల నిల్వల
- కోల్ రంగంలో సంస్కరణలతో ఐదు లక్షల మందికి ఉపాధి
- అర్జెంటీనాలో ఆరు 'క్రిటికల్ మినరల్స్' బ్లాకుల కొనుగోల
- వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




ప్రజానావ, హైదరాబాద్ : కేంద్ర ప్రభు త్వం బొగ్గు ఉత్పత్తిలో విప్లవాత్మక సంస్కరణల తీసుకురా వడంతో దేశం స్వయం సమృద్ధి దిశగా అడుగులే స్తోందని ంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాల నుంచి బొగ్గు దిగుమ తులను క్రమంగా తగ్గిస్తున్నామన్నారు. నూతన భారత నిర్మాణంలో కోల్, మైనింగ్ రంగాల కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 80 రోజులకు సరిపడా 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల అందుబాటులో ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. దేశ విద్యుత్ ఉత్పత్తిలో 72 శాతం బొగ్గుపైనే ఆధారపడి ఉందన్న ఆయన.. బొగ్గు వినియోగంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందన్నారు. ఈ ఏడాది ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాయిని దేశం చేరుకుందని వివరించారు. కాంగ్రెస్ హయాంలో లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాల జరగ్గా.. తమ ప్రభుత్వం పారదర్శక విధానాలతో ఈ రంగంలో ఏకంగా ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించిందన్నారు. అండర్ గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ పై అధ్యయనం చేస్తున్నామని, వాడకం పూర్తయిన గనులను శాస్త్రీయంగా మూసివేస్తూ.. ఆ విధానంలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

### క్రిటికల్ మినరల్స్‌పై గురి..

క్రిటికల్ మినరల్స్ కోసం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పోటీ నెలకొందని, దేశాధినేతలను కిడ్నాప్ చేసే స్థాయికి పరిస్థితుల వెళ్లాయని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్‌కు ఓ పొరుగు దేశం కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేసిందన్నారు. ఈ నేపథ్యంలో 'క్రిటికల్ మినరల్స్ మిషన్' కింద రూ. 1,500 కోట్లు టాయించామని, ఇప్పటి అర్జెంటీనాలో ఆరు బ్లాకులను తీసుకున్నామని వివరించారు. మరోవైపు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, బాధిత జిల్లాలకు ఆ నిధులను ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఇక సింగరేణి కాలరీస్ వ్యవహారాల పూర్తిగా రాష్ట్ర సర్కారు ఆధీనంలోనే ఉంటాయని, కార్మికులకు మెరుగైన ఆర్థిక భద్రత కల్పించడమే ంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తేల్చి చెప్పారు.

# కొడుకు, కూతురికి ఉరి.. భార్యకు జీవిత ఖైదు

- మల్కాజిగిరి కోర్టు సంచలన తీర్పు
- పింఛన్ డబ్బుల కోసం విశ్రాంత ఉద్యోగిని ముక్కలగా నరికిన కుటుంబ సభ్యుల



హైదరాబాద్, జూన్ 8 : పింఛను డబ్బుల కోసం కట్టుకున్న భర్త, కన్న తండ్రి అని డా చూడకుండా ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగిని అత్యంత కిరాతకంగా నరికి చంపిన సులో మల్కాజిగిరి కోర్టు సంచలన తీర్పు వెలవరించింది. ఈ దారుణానికి పాల్పడిన మతుడి భార్యకు జీవిత ఖైదు, కొడుకు, తురికి మరణశిక్ష (ఉరి) విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నగరంలో 2019 ఆగస్టులో జరిగిన కిషన్ సుతార్ (70) హత్య సు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సష్టించింది. విశ్రాంత రైల్వే ఉద్యోగి అయిన కిషన్ సుతార్‌కు వచ్చే పింఛను డబ్బుల కోసం సొంత కుటుంబ సభ్యులే రాక్షసులగా మారారు. భార్య గంగాబాయి, తన కొడుకు, తురుతో కలిసి పథకం ప్రకారం కిషన్ సుతార్‌ను దారుణంగా హత్య చేశారు. వలం చంపడంతోనే వారి కర్కశత్వం ఆగలేదు. హత్య అనంతరం ఆధారాల మాయం చేసేందుకు మతదేహాన్ని ముక్కల ముక్కలుగా నరికారు. ఆ శరీర భాగాలను ఏకంగా ఆరు ప్లాస్టిక్ బట్లలో నిల్వ చేసి అత్యంత పాశవికంగా ప్రవర్తించారు. ఈ దారుణంపై సమాచారం అందుకున్న పోలీసుల.. అప్పట్లో ఘటనా స్థలానికి చేరుకుని భయానక దశ్యాలను చూసి విస్తుపోయారు. పక్కా ఆధారాలతో నిందితులను అరెస్టు చేసి కటకటాల వెనక్కి నెట్టారు. దర్యాప్తును వేగవంతం చేసి కోర్టులో బలమైన ఆధారాలతో చార్జిషీటు దాఖల చేశారు. పోలీసుల సేకరించిన శాస్త్రీయ ఆధారాల, సాక్షుల విచారణతో నేరం సుస్పష్టంగా రుజువైంది. సుదీర్ఘ వాదనల అనంతరం సోమవారం మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయవర్తి వి.బాలభాస్కర్ రావు ఈ సులో తుది తీర్పును వెలవరించారు. కన్న తండ్రిని అత్యంత కిరాతకంగా ముక్కలగా నరికిన కొడుకు, తురి అమానవీయ చర్యను అరుదైన సుగా పరిగణించిన కోర్టు.. వారిద్దరికీ ఉరిశిక్ష ఖరారు చేసింది. హత్యకు సహకరించిన మతుడి భార్య గంగాబాయికి జీవిత ఖైదు విధించింది. డబ్బు కోసం కుటుంబ సభ్యులే ఇంతటి దారుణానికి ఒడిగట్టడం, దానికి కోర్టు కఠిన శిక్షల విధించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# భద్రతలో రాజీ లేదు!

- ఫుడ్ పాయిజన్‌కు ఏమాత్రం తావుండొద్దు
- ప్రవేశాల్లో పూర్తి పారదర్శకత పాటించాలి
- స్పష్టం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజానావ, హైదరాబాద్ : గురుకులాల్లో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం విష యంలో ఎలాంటి రాజీ పడబోమని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలకు ఏమాత్రం తావు లేకుండా పకడ్బందీ చర్యల తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. సచివాలయం నుంచి సోమ వారం గురుకుల విద్యాలయాల సంస్థ సిబ్బంది, అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాల దళిత, గిరిజన, పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన ంద్రాల న్నారు. వంట సరుకుల కొనుగోల నుంచి నిల్వ, పంపిణీ వరకు ప్రతి దశలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ నాణ్యత పాటించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని సిబ్బంది తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి సూచించారు. జేఈఈ, నీట్, క్లాట్, సీయూఈటీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అడ్మిషన్ల ప్రక్రియలో అక్రమా లకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించా లని హెచ్చరించారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలల, హాస్టళ్లలో పైకప్పుల లీజీల, విద్యుత్, మరుగుదొడ్ల మరమ్మతుల వెంటనే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానులంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, గురుకులాల సంస్థ కార్యదర్శి కంభంపాటి శారద, అధికారుల డాక్టర్ శ్రీనివాసుల, చిన్న సైల, విజయ్ కుమార్ తదితరుల పాల్గొన్నారు.

# మోడీ పాలనలో చిక్కుల్లో దేశం

- సర్‌తో లక్షల ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియాటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడుల జరుగుతున్నాయని.. బీజేపీ యేతర రాష్ట్రాలపై ంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. ంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ టమి పార్టీల నేతల సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా టమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడుల దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పల రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాల పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజల ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా టమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిషన్ బిల్లను ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న టమి పార్టీల దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతల హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరుల ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎం, ఆప్ పార్టీల మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన భద్రత

- పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రసీ
- పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు




న్యూఢిల్లీ, : మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించ బోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేం దుకు ంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష ంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీజీ ముఠాల చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యల చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్ విమానాల, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తుల క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశండా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణుల, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకు ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాల లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు. క్వశ్చన్ పేపర్ల బాక్సులకు హైటెక్ జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా ంద్రాల్లో అభ్యర్థుల బయోమెట్రిక్ గుర్తింపును పకడ్బందీగా పరిశీలిస్తారు. రీ-ఎగ్జామ్‌కు ముందు సోషల్ మీడియాలో నకిలీ పేపర్లు అమ్ముతూ విద్యార్థులను మోసం చేసే ముఠాలపై కఠిన చర్యల తీసుకునేందుకు.. మరోవైపు సైబర్ విభాగాన్ని రంగంలోకి దించారు. గతంలో జరిగిన తప్పుల కారణంగా పరీక్ష రద్దయినందున, ఈ రీ-టెస్ట్ కోసం హాజరయ్యే విద్యార్థుల నుంచి ఎలాంటి అదనపు ఫీజు వసూల చేయడం లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దీనికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అభ్యర్థుల ఎలాంటి వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా పరీక్షకు సిద్ధం కావాలని ఎన్టీఏ కోరింది. మరో రెండు వారాల్లో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జరగనుంది. పేపర్ లీక్ ఆరోపణలతో ఇప్పటి ఓసారి పరీక్షను రద్దు చేయడంతో రీ-టెస్ట్ నిర్వహణ విషయంలో ఎన్టీఏ అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. పేపర్ తయారీ దశ నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాల వెల్లడించాయి. నీట్ యూజీ పేపర్ తయారుచేసిన నిపుణుల, పర్యవేక్షకుల, ట్రాన్స్‌లేటర్లు సహా ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ ప్రస్తుతం అత్యంత భద్రత కలిగిన రహస్య ప్రాంతంలో ఉంచినట్లు సదరు వర్గాల పేర్కొన్నాయి. వీరిపై భద్రతా అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంచారని తెలిపాయి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల, స్మార్ట్‌వాచీల, ఇతర కమ్యూనికేషన్ పరికరాలేవీ వీరికి అందుబాటులో ఉంచలేదట. వలం అనుమతి పొందిన సిబ్బందికి మాత్రమే ఈ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయ్యేంతవరకు వీరు ఈ లాక్‌డౌన్‌లోనే ఉండనున్నట్లు సదరు వర్గాల పేర్కొన్నాయి. పేపర్ తయారీ నుంచి ప్రింటింగ్, ప్యాకింగ్, స్టోరేజీ, రవాణా, పంపిణీ వరకు అన్ని దశల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలచేస్తున్నారు. పేపర్ రవాణా కోసం వాయుసేన విమానాలను వినియోగించనున్నారు. ఇదిలాఉండగా.. రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ ఇటీవల వార్తల వచ్చాయి. దీన్ని ఎన్టీఏ తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. అభ్యర్థుల, వారి తల్లిదండ్రుల అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటల నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. జూన్ 21న దేశవ్యాప్తంగా 551 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 వరకు నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ జరగనుంది.



# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణిలో 154 దరఖాస్తులు

**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రజావాణి అర్జీలు సకాలం లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడి టోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిం చాలని సూచించారు. మొత్తం 154 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఐడీఓసీ ప్రజావా ణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో మళ్లీ పోడు భూముల వివాదం

- అటవీ సిబ్బంది, గిరిజనుల మధ్య ఘర్షణ.. లేడీ కానిస్టేబుల్‌కు గాయం
- ట్రెంచ్‌ల పూడ్చివేతతో ఉద్రిక్తతకు దారితీసిన వివాదం
- గిరిజన మహిళలు, అటవీ సిబ్బందికి గాయాలు
- ఇరువర్గాల ఫిర్యాదులతో మరింత ముదిరే అవకాశం



**ప్రజానావ, ఖమ్మం/సత్తుపల్లి, జూన్ 8 :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కాకర్లపల్లి బీట్ ప్రాంతంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. తామరచెరువు సమీపంలోని అటవీ భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు, పోడు సాగుదారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒక మహిళా ఫారెస్ట్ కానిస్టేబుల్‌కు గాయమై రక్తస్రా వం కాగా, పలువురు గిరిజన మహిళలు కూడా స్వల్పంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం, తామరచెరువు సమీపంలోని సుమారు 10 హెక్టార్ల అటవీ భూమిని రక్షించేందుకు అటవీశాఖ అధికారులు ఇటీవల ట్రెంచ్‌లు తవ్వించారు. అయితే తాము సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను వదులుకునే ప్రసక్తే లేదని పేర్కొంటూ పోడు సాగుదారులు అక్కడికి చేరుకుని ట్రెంచ్‌లను మట్టితో పూడ్చివేశారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు, బీట్ సిబ్బంది, మహిళా ఫారెస్ట్ కానిస్టేబుళ్లు సంఘటనా స్థలానికి చేరుకుని గిరిజనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసు కుని, అనంతరం తోపులాటకు దారితీసింది. పరిస్థి తి ఉద్రిక్తంగా మారడంతో ఇద్దరు గిరిజన మహి ళలతో పాటు ఒక పోడు సాగుదారుల నాయకుడిని అధికారులు అదుపులోకి తీసుకుని వాహనంలోకి ఎక్కించారు. దీనికి నిరసనగా గిరిజన మహిళలు, స్థానికులు అటవీశాఖ వాహనాన్ని చుట్టుముట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో ఒక మహిళా ఫారెస్ట్ కానిస్టేబుల్ చేతి వేలికి తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. మరోవైపు, అటవీ సిబ్బంది చర్యల సమయంలో కొందరు గిరిజన మహిళలకు కూడా గాయాలైనట్లు సమాచారం. ఘటనపై అటవీశాఖ అధికారులు స్పందిస్తూ, 2022-23లో నిర్వహించిన సర్వే ఆధారంగా 72 గిరిజన కుటుం బాలకు 21.56 హెక్టార్ల ఆర్ఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వివాదా స్పదంగా ఉన్న 10 హెక్టార్ల భూమికి అర్హత లేకపో వడంతో ప్రభుత్వం పట్టాలను నిరాకరించిందని పేర్కొన్నారు. నిబం ధనల ప్రకారం అక్కడ ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టామని, గిరిజనులు ట్రెంచ్‌లను పూడ్చివేయ డం వల్ల ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లిందని తెలిపారు. మరోవైపు, తమ జీవనాధారమైన భూములను సాగు చేసుకునే హక్కు తమకుందని గిరిజనులు వాదిస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో భూము లను సాగుకు సిద్ధం చేస్తుండగా అటవీశాఖ అడ్డు కుంటోందని ఆరోపి స్తున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో పోడు భూముల విషయంలో పలు వివాదాలు చోటుచేసు కున్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిన ప్పటికీ, ఇరువర్గాలు పోలీసుల కు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. వ్యవసాయ పనులు వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో మరిన్ని ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హోర్ముజ్ జలసంధి మూసివేత

**కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్**

న్యూఢిల్లీ : హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్ప టికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని ంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వర సరిపడా ఇంధన నిల్వల ఉన్నాయని ంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుం దని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగి న ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లా డుతూ... 'మరో 30 రోజుల హోర్ముజ్ జలసంధి మూతపడే ఉం ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వల ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అం 60 రోజులకు సరిపడా డ్రాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్పీజీ నిల్వల ఉన్నా యి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకా లిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపో ర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికల తమ వద్ద ఉన్నాయని, పశ్చిమాసియా లో పరిస్థితి రెండు మూడు రకాలగా ఉండొచ్చని, ఘర్షణల విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకర మన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటి చర్యల ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రుల మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితు లను సమర్థవంతం గా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశా రు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రో లియం సహా 30 నుంచి 60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వల ఉన్నాయ ని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు డా సరిపోవచ్చన్నారు.

# బడులను మూసే కుట్ర!

**సీఎం తీరుపై మండిపడ్డ కవిత**

హైదరాబాద్, జూన్ 8 : రాష్ట్రంలో సమీకత పాఠ శాలల పేరుతో 27 వేల ప్రభుత్వ బడులను నాల గు వేలకు కుదించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఇది పేద విద్యార్థులను, ముఖ్యం గా బాలికలను విద్యకు దూరం చేసే దారుణమైన కుట్ర అని ఆమె విమర్శించారు. ప్రభుత్వ పాఠ శాలలను కుదించాలన్న నిర్ణయాన్ని తప్పుబడుతూ కవిత సోమవారం ఒక వీడియో విడుదల చేశారు. రాష్ట్రం లోని గురుకుల పాఠశాలల్లో వంద మందికి పైగా విద్యార్థుల ప్రాణాల కోల్పోయినా ముఖ్య మంత్రి కనీసం సమీక్ష డా నిర్వహించలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఏకంగా పాఠశా లలను మూసివేస్తున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే విద్యాశాఖ పై ప్రభుత్వానికి ఏమాత్రం పట్టులేదని స్పష్టమవు తోందని విమర్శించారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీకత పాఠశాలలపై ఆసక్తికర వ్యాఖ్యల చేశారు. రాష్ట్రం లోని 27 వేల ప్రభుత్వ బడుల్లో 18 లక్షల మంది వి ద్యార్థులండగా.. 12 వేల ప్రైవేట్ బడుల్లో 35 లక్షల మంది చదువుతున్నారని ఆయన తెలిపారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో డిన 'సమీకత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన ఆ సభలో వెల్లడించారు.

# ఆశాజనకంగా నైరుతి విస్తరణ

**ప్రజానావ, హైదరాబాద్, జూన్ 8 :** నైరుతి రుతు పవనాల ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నా యి. దీనిప్రభావంతో చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతల పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణలోకి రుతుపవనాల ప్రవేశిస్తా యని అధికారుల తెలిపారు. వచ్చే నాలుగు రోజుల భారీ వర్షాల కురుస్తాయని హైదరాబాద్ వాతావ రణ ంద్రం వెల్లడించింది. ఓ మోస్తరు భారీ వర్షాల పడే అవకాశం ఉందని తెలిపింది. వికారా బాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్ నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొం డ, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల కురుస్తున్నట్లు అధికారుల తెలిపారు. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పశ్చి మ-దక్షిణ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈనెల 10వతేదీ వరకు హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. నాలగు రోజుల నగరంలో భారీ వర్షా లతోపాటు ఈదురుగాలల వీచే అవకా శం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలల వీస్తాయని పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, యాదాద్రి - భువనగిరి జిల్లాల్లో మోస్తరు వర్షా ల కురిసినట్లు వాతావరణశాఖ అధికారుల తెలిపా రు. వనపర్తి జిల్లా ఏదుల మండలంలో అత్యధి కంగా 5.08 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూరులో 4.73 సెంటీమీటర్లు, చౌదాపూర్‌లో 3.58, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 4.06, రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.44, వనపర్తి జిల్లా రేవెల్లిలో 3.38, పన్గల్‌లో 2.72, జోగులాంబ గద్వాల జిల్లా అ లంపూర్‌లో 2.56, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2.48సెంటీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

# ప్రభుత్వ ఉద్యోగాల పేరిట భారీ మోసం!

- రిటైర్డ్ మహిళా అధికారి కోసం బాధితుల వెతుకులాట
- ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు
- నకిలీ నియామక ఉత్తర్వులతో నిరుద్యోగులను నమ్మించిన వైనం
- డబ్బులు తిరిగి ఇవ్వక ఫోన్ స్విచ్ఆఫ్ చేసి పరారైనట్లు బాధితుల ఆరోపణ



**ప్రజానావ, ఖమ్మం, జూన్ 8:** ప్రభుత్వ ఉద్యోగా ల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన భారీ వ్యవహారం ఖమ్మం జిల్లాలో వెలుగుచూసింది. ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ (ఐసీడీఎస్) శాఖలో అదనపు సీడీపీఓగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఓ మహిళా అధికారి, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురు నిరుద్యో గుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బాధితుల కథ నం ప్రకారం, ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లోని ఐసీడీఎస్ విభాగంలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయనున్నారని, ఉన్నతాధికారులతో తనకు సన్ని హిత సంబంధాలు ఉన్నాయని నమ్మబలికి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్న ట్లు తెలిపారు. ఉద్యోగాలు వస్తాయని ఆశపడి పలువురు నిరు ద్యోగులు లక్షల రూపాయలు చెల్లించగా, ఇప్పటి వరకు ఉద్యోగాలు రాకపో వడంతో పాటు డబ్బులు కూడా తిరిగి అందక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లు వాపోతున్నారు. బాధితుల్లో ఒకరైన పెద్దగో పతికి చెందిన అశోక్ మాట్లాడుతూ, ఐసీడీఎస్‌లో ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇప్పి స్తానంటూ తన వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకు న్నారని ఆరోపించారు. బంధుత్వం ఉండటంతో పూర్తిగా నమ్మిన తమకు, నమ్మకం కలిగించేం దుకు ఐఏఎస్ అధికారుల సంతకాలతో ఉన్నట్లు కనిపించే నియామక ఉత్తర్వులు, ప్రొసీడింగ్స్ కాపీ లను వాట్సాప్ ద్వారా పంపి స్తూ మూడేళ్ల పాటు కాలయా పన చేశారని తెలిపా రు. ఉద్యోగం రాకపోవ డంతో అనుమానం వచ్చి డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా, కల్లూ రులో నివసిస్తున్న ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయిందని చెప్పారు. ఐఏఎస్ అధికారి పేరుతో నకిలీ పత్రాలు సృష్టిం చి మోసానికి పాల్పడడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం జోక్యం చేసుకుని బాధి తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరో బాధితురాలు మాధవి మాట్లాడుతూ, తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం బంగారం విక్రయించి, అప్పులు తెచ్చి రూ.3 లక్షలు చెల్లించామని



ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొంతకాలం హైదరా బాద్‌లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడిం దని తెలిపారు. మధ్యలో ఒకసారి నిల దీయగా డబ్బులు తిరిగి ఇస్తానని హామీ ఇచ్చినా, ప్రస్తుతం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుం డా పోయిందని బాధి తులు చెబుతున్నారు. పరువు పోతుం దనే భయంతో మరికొం దరు బాధితులు బయటకు రావ డం లేదని, మోసానికి గురైన వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొం టున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉద్యోగాల ఆశ చూపించి నిరుద్యోగుల భవిష్యత్తు తో ఆడుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

- ఇళ్ల కూల్చివేతకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జేఏసీ డిమాండ్
- ఖమ్మంలో భారీ 'ఉత్తరాల ఉద్యమ మహా ర్యాలీ'
- రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడి

**ప్రజానావ, ఖమ్మం, జూన్ 8 :** ఖమ్మం నగరం లోని వెలుగుమట్ల ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు గురైన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు భూదాన బాధితుల నిజనిర్ధారణ కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది బాధితులు, ప్రజలు ఖమ్మం నగర వీధుల్లో ఉత్తరాలను చేతబూని ప్రదర్శన నిర్వహిస్తూ 'ఉత్తరాల ఉద్యమ మహా ర్యాలీ'లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్ మాట్లా డుతూ, బాధితులు తమ సమస్యలను రాజ్యాం గబ ద్ధంగా భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ గవర్న ర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల దృష్టికి ఉత్తరాల ద్వారా తీసుకెళ్లారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ ర్యాలీ సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. వెలుగుమట్లలో ఇళ్లను కోల్పోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం 100 గజాల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశా రు. జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడు తూ, ఇళ్ల కూల్చివేత ఘటనపై ఉన్నతస్థాయి విచా రణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు తగిన నష్టపరిహారం అందిం చాలని, వారి ఆత్మగౌర వాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయ వాది వంజాకుల లక్ష్మీ నారా యణ మాట్లాడుతూ, బాధితులు తమ సమస్యలను ఉత్తరాల రూపంలో దేశ అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాస్వామ్య పద్ధతిలో సాగుతున్న పోరాటమని అభివర్ణించారు. అధికారులు స్పం దించి బాధితులకు తక్షణ ఉపశమనం కల్పిం చాలని కోరారు. భూదాన బాధితుల నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ మహా ర్యాలీలో కన్వీనర్ వట్టే ఉదయ్‌కిరణ్, మట్టే నవ్య, సుమలత, రామకృష్ణ, కృష్ణ, రాము తదితరులు పాల్గొనగా, బాధిత కుటుంబాలు, ప్రజా సంఘాల ప్రతినిధు లు, సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు.

# గ్రీవెన్స్ డేలో 26 ఫిర్యాదులు

**జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే**

**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా స మస్యలు పరిష్కరించే విధంగా గ్రీవెన్స్ డే కా ర్యక్రమం ద్వారా కృషి చేయడం జరుగుతుం దని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తెలిపారు. ప్రజ ల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కా ర్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సోమ వారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమా నికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్ట పరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, విన తులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వా రా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలు గుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థ వంతంగా సేవలందించడం జరుగుతుం దన్నా రు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# హౌసింగ్ బోర్డులో భూదందా

- డిప్యూటీ కలెక్టర్ రామునాయక్‌ను సస్పెండ్ చేసిన సర్కారు
- సహకరించిన సూపరింటెండెంట్ శాశ్వత తొలగింపు
- అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమన్న మంత్రి పొంగులేటి

**ప్రజానావ, హైదరాబాద్, జూన్ 8 :** రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న రాము నాయక్‌పై రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసింది. హౌజింగ్ బోర్డు స్థలాల వ్యవహారంలో భారీగా భూ దందాల, అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో గజం రెండు లక్షల రూపాయలకు పైగా విలువ చేసే హైకోర్టు పరిసరాల్లోని హౌజింగ్ బోర్డుకు చెందిన 33.53 గజాల స్థలాన్ని రాము నాయక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా వేరొకరి పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారుల తేల్చారు. పేదల ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పరిశీలనలో ఈ దందాల వెలుగుచూశాయి. తాజా విచారణలో విజయనగర్ కాలనీ, తుల్జాగూడ, లక్ష్మీగూడ, మహబూబ్ గంజ్ తదితర ప్రాంతాల్లోనూ అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు బయటపడింది. ఇందులో సబ్ రిజిస్ట్రార్ల పాత్రపైనా విచారణ సాగుతోంది. ఈ అక్రమ సేల్ డీడ్లను వెంటనే రద్దు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల జారీ చేశారు.

## సహకరించిన వారిపైనా చర్యలు..

రామునాయక్ భూ దందాలకు సహకరించిన ఓ సూపరింటెండెంట్‌ను రెవెన్యూ శాఖ శాశ్వతంగా తొలగించింది. మరో సూపరింటెండెంట్ బోనానా యక్‌ను సస్పెండ్ చేసింది. రామునాయక్‌పై 2016 నుంచే వివిధ సుల ఉన్నట్లు విచారణలో తేలింది. ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ సుల నమోదు చేస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. భూకబ్జాలపై అధికారుల ప్రత్యేక నిఘా పెట్టడంతో.. తీగ లాగితే డొంక కదిలినట్లు అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

# పకడ్బందీగా ఓటర్ల జాబితా

- 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ
- సమస్యాత్మక ప్రాంతాల్లో పెట్రోలింగ్
- స్పష్టం చేసిన సీఈఓ సుదర్శన్‌రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్, జూన్ 8:** ఓటర్ల జాబి తా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సమ స్యాత్మక ప్రాంతాల్లో ముందుగానే పెట్రోలింగ్ నిర్వ హించి.. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి తగిన భద్రత, సహకారం అందించాలని పోలీసుల కు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయ వం తం చేసేందుకు బీఎల్వోల, సూపర్ వైజర్లకు భద్రత కల్పించే అంశంపై మంగళవారం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమా వేశంలో అదనపు సీఈఓ వసంత్ వెంకటే శ్వర్‌రెడ్డి, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీ సు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పాల్గొన్నారు. రాష్ట్రం లో ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ నెల 25 నుంచి ప్రారం భం కానుందని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బూత్ లెవల్ అధికారుల ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపి ణీ చేసి, తిరిగి స్వీకరించాలన్నారు. విధుల నిర్వ హించే సిబ్బంది పేర్లు, ఫోన్ నంబర్లను స్థానిక పోలీ సుల కు ఇవ్వాలని, అలాగే పోలీసు అధికారుల నంబ ర్లను ఎన్నికల అధికారుల తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎలాంటి అవాంఛ నీయ ఘట నల జరగకుండా ముందుగానే పోలీ సులతో సమ న్వయ సమావేశాల నిర్వహించుకోవాలని డీఈవో లకు సూచించారు. సిబ్బందికి అవసర మైన భద్రత, పూర్తి సహకారం అందిస్తామని తఫ్సీర్ ఇక్బాల్ హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో కలెక్టర్లు, జీహెచ్ ఎంసీ కమిషనర్, పోలీసు కమిషనర్లు పాల్గొన్నారు.

# పెళ్లికి ముందు బంధం తప్పుకాదు!

- తెలంగాణ యువకుడికి అనులంగా తీర్పు

న్యూఢిల్లీ, జూన్ 8: ఇద్దరు మేజర్లు ఇష్టపూర్వ కంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం పెట్టు కుంటే.. దాని ఆధారంగా వారి ప్రవర్తన, క్యారెక్ట ర్‌ను తప్పుబట్టలేమని సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ప్రేమ విఫలమైనంత మాత్రాన మోసం చేసినట్లు కాదని స్పష్టం చేస్తూ.. పాత సు కారణంగా కానిస్టేబుల్ ఉద్యోగం కోల్పోయిన తెలంగాణ యువకుడికి పెద్ద ఊరటనిచ్చింది. తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక య్యాడు. అయితే పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడంటూ 2014లో అతనిపై ఓ యువతి సు పెట్టింది. ఆ తర్వాత 2015లో లోక్ అదాలత్ ద్వారా ఇరువ ర్గాల రాజీ పడ్డాయి. అయితే ఈ సును సాకుగా చూపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ అతని ఉద్యోగాన్ని రద్దు చేసింది. దీనిపై సదరు అభ్యర్థి సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ సును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో డిన ధర్మాసనం పోలీసు బోర్డు నిర్ణయాన్ని తప్పుబట్టింది. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో పెళ్లికి ముందే ప్రేమిం చుకోవడం, శారీరక సంబంధాల కలిగి ఉండటం సాధారణంగా మారిందని వ్యా ఖ్యానించింది. ఇష్టపూర్వకంగా కలిసి ఉండి ఆ తర్వాత పెళ్లి చేసుకోలేదన్న ఆ ఒక్క కారణంతో చేత మోసం చేశారని అనుకోలేమని స్పష్టం చేసింది. ప్రతి ప్రేమకథా పెళ్లితోనే ముగియాలని నియ మం ఏమీ లేదని పేర్కొంది. లోక్ అదాలత్‌లో రాజీప డినంత మాత్రాన సదరు అభ్యర్థి తప్పు ఒప్పుకున్నట్లు కాదని న్యాయమూర్తుల తేల్చి చెప్పారు. బాధి తురాలే స్వయంగా సును వెనక్కి తీసుకున్నప్పుడు.. అభ్యర్థి క్యారెక్టర్ బాలేదంటూ ఉద్యోగానికి అనర్హుడిని చేసే హక్కు పోలీసు బోర్డుకు లేదన్నారు. వలం విఫలమైన ప్రేమ బం ధాన్ని సాకుగా చూపి ఉద్యోగం నిరాకరిం చడం అన్యాయమని పేర్కొన్నారు. పోలీసు బోర్డు రద్దు ఉత్తర్వులను కొట్టివేస్తూ.. తిరుపతిని వెంటనే విధుల్లోకి తీసుకుని తదుపరి బ్యాచ్ కానిస్టేబు ళ్లతో పాటు శిక్షణకు పంపాలని ధర్మాసనం ఆదేశించింది.



# విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై నిఘా!

తల్లిదండ్రుల పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు.. ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాల చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్క దెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి.

ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాల పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీవ్‌ల పని చేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీల, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాల అప్రమత్తం కావాలి. మాదక ద్రవ్యాల చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రుల డా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు.. ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాల చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్క దెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాల ఇప్పటి ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీల కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పల సుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘానిస్తాన్, పాకిస్థాన్‌లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాల భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకల సాగించే ప్రవాసులను పావులగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాల శత విధాలగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. ఒద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని డా ఒదప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యల తీసుకోకపోతే తెలగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీల లక్ష్యంగా ముఠాల పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్ల మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారి తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన సుల ద్వారా తెలస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షల ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధప్రదేశ్ ప్రవాసుల అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ ంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందుల, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యూఏఈ, ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసుల లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసుల్లో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యుల ముందుకు రావడం లేదు. మరి కొన్ని సులలో స్మగ్లింగ్ ముఠాల గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాల డా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణల ఉన్నాయి. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పల నగరాలలో యువతీయువకుల మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రుల ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లల ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీల, స్కూళ్ల పరిసరాల్లో సీసీ కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

EDITORIAL

# ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజానావ, సూర్యాపేట:** ప్రజావాణితో సమస్యలు సత్వరంగా పరిష్కరించబడతాయని కలెక్టర్ నందలాల్ పవార్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసము ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత సమయంలోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజర య్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. ప్రజావాణి కార్య క్రమంలో భూ సమస్యలకి సంబందించి 43 దర ఖాస్తులు, డిడబ్ల్యుఓ 4, డీపీఓ 3, మున్సిపాలిటీ 3 మి గిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని మొ త్తం 77 దరఖాస్తులు వచ్చయాని వాటిని పరిష్కరిం చేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పి డి సన్యాసయ, డిఎంహెచ్ఓ వెం కటరమణ, పిడి హౌసింగ్ సిద్ధార్థ్, సిపిఓ కిషన్ నా యక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డీఈఓ అశోక్, స్త్రీ, శిశు సం క్షేమ శాఖ అధికారి నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

**వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే 99 రోజుల పాటు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పే ర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా అధికారులు నేరు గా ప్రజల వద్దకే వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత సీజన్‌లో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు సాం ప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా లాభసా టిగా ఉండే ఇతర పంటలపై దృష్టిపెట్టాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలంలో ఎలినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని గుర్తుచేశారు. వర్షాలు సకాలంలో పడకపోతే, వరి పంట చేతికొచ్చే సమయానికి ఆశించిన దిగుబడి రాక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నష్టాలను నివారించేందుకు ముం దస్తు చర్యల్లో భాగంగా విడతల వారీగా ఎలాంటి ప్రత్యామ్నాయ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు నమోదు కోసం తమ ఇళ్లకు వచ్చే బీఎల్ఓల దగ్గర ఎన్యుమరేషన్ ఫామ్ పూర్తి చేసి అం దించాలని కోరారు. అలాగే, పిల్లల భవిష్యత్తు బాగుం డాలంటే వారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం అందడం ఎంతో కీలకమని, ఆ దిశగా తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రామన్నగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందం జలో ఉంచి, ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

గ్రామపంచాయతీ వార్డుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను 25వ తేదీ లోపు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, ఎంపీడీవో బాలకృష్ణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

• కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజానావ, యాదాద్రి భువనగిరి:** వాసలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. సోమవారం జిల్లాలోని తుర్కపల్లి మండలంలో పర్యటించారు. గ్రామంలో మంజూరైన ఇళ్ల సంఖ్య, పూర్తయినవి, నిర్మాణ దశలో ఉన్నవి, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ప్రతి ఇల్లు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తొలి విడతలో ఇల్లు మంజూ రైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారితో మాట్లాడారు. నిర్మాణాలు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారం భించాలని కోరారు. అలాగే గ్రామంలో ఇంకా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులై న కుటుంబాలు, ఎల్–2 కేటగిరీలో ఉన్న వారి వివరాలను సేకరించి ప్ర భుత్వానికి పంపినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ఆయన వెంట ఉన్నారు.



# పట్టపగలే చోరీ

• ఐదున్నర తులాల బంగారం, 33 తులాల వెండి అపహరణ

• బుజిలాపురం గ్రామంలో ఘటన

**ప్రజానావ, మోత్కూరు:** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సోమవారం పట్టపగలు చోరీ జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి ఐదున్నర తులాల బంగారం, 33 తులాల వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. బాధితులు మల్లిపెద్ది వెంకట్ రెడ్డి, భార్య పద్మ వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 11 గంటల సమయంలో వెంకట్ రెడ్డి వ్యవసాయ అవసరాల కోసం ఎరువులు తెచ్చేందుకు మోత్కూరుకు వెళ్లారు. గత మూడు రోజుల క్రితం ఆయన భార్య కూడావేరే గ్రామానికి వెళ్లడంతో ఇంటికి తాళం వేసి ఉంది. మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో తిరిగి ఇంటికి చేరుకోగా ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండటం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులను పిలిపించారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తెరిచి ఉండటంతో అందులో భద్రపరిచిన నాలుగు తులాల బంగారు చంద్రహారం, అర తులం బంగారు బ్రాస్లెట్, అర తులం బంగారు ఉంగరాలు రెండు, అరతులం బంగారు కమ్మలు, మూడు తులాల వెండి గొలుసు, 30 తులాల వెండి పట్టాలు, రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గ్రామంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను సేకరించి, అనుమానితుల కదలికలపై దర్యాప్తు చేపట్టారు. బాధితుడు మల్లిపెద్ది వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ

• ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

• మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి




**ప్రజానావ, సిద్దిపేట:** ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు డిజిటల్ తరగతులతో నాణ్యమైన విద్య అందుతుంది. ఈ విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు సరిపడే పాఠ్య పుస్తకాలను నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను తీసుకుని తమ పాఠశాలలకు తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఈఓ పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో విద్యార్థుల సంఖ్యను గత సంవత్సరం కంటే పది శాతం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి.కనకయ్య, దాసరి సుధాకర్, మదాసి రమేశ్, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ కత్తుల లక్ష్మారెడ్డి, దుబ్బుడు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నోముల లింగం, రాజు, దర్శనాల రాజ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, చిప్ప దత్తాద్రి, రఫీక్, దేవులపల్లి నర్సింలు, ఏల రాజిరెడ్డి, మన్మోహన్ రెడ్డి, గందె రాజమౌళి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీఆర్పీలున్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన



• జగదేవపూర్ ఎంఏవో వసంతరావు

**ప్రజానావ, గజ్వేల్:** సేంద్రియ ఎరువుల వాడకంతో అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని జగదేవపూర్ మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని బస్వాపూర్, వట్టిపల్లి గ్రామాల రైతులకు సోమవారం నిర్వహించిన గ్రామసభలలో సేంద్రియ వ్యవసాయంపై సూచనలు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆరోగ్య పరిరక్షణకు సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్, పచ్చిరొట్ట, జీవన ఎరువులు వంటి సేంద్రియ ఎరువుల వాడకం వల్ల నేల సారం పెరగడంతో పాటు పంటల నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. వచ్చే వానాకాలంలో రైతులు సన్న వరి రకాల సాగును విస్తరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మేలైన సన్న వరి రకాలను సాగు చేసి మార్కెట్లో అధిక గిరాకీ, మెరుగైన ధరలు పొందవచ్చని వివరించారు. సన్నవరి విక్రయించే రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంటల వైవిధ్యీకరణలో భాగంగా కంది, పెసర, మినుములు, అలసందలు వంటి పప్పుధాన్యాలు, జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. దీర్ఘకాలిక ఆదాయం కోసం ఆయిల్‌పామ్ సాగు కూడా లాభదాయకమని వివరించారు. యాసంగి పంట కోత అనంతరం వరి, మొక్కజొన్న పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల నేల సారం తగ్గిపోవడం, ఉపయోగకర సూక్ష్మజీవులు నశించడం, గాలి కాలుష్యం పెరగడం, వాతావరణ మార్పులకు దోహదం కావడం వంటి తీవ్ర దుష్పరిణామాలు కలుగుతాయని తెలిపారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా మల్చింగ్ లేదా భూమిలో కలియ దున్నడం వంటి పద్ధతుల ద్వారా భూమిలో కలపాలని సూచించారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకొని వాతావరణ ఆధారిత పంటల ప్రణాళికను అవలంబించాలని, తక్కువ నీటి అవసరం ఉన్న పంటల సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. అలాగే యూరియా, డీఏపీ ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించడం, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించనున్న ట్లు తెలిపారు. ఈ గ్రామసభలో సర్పంచులు కవిత లోలాకర్ రెడ్డి, విద్యాధర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.



# పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

• ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**ప్రజానావ, సూర్యాపేట:** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డేలో ఎస్పీ నరసింహ ఫిర్యాదుదారుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి ఎస్పీకి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు తొందరగా న్యాయం జరిగేలాగ చేసి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గ్యాస్ ధరలను తగ్గించాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ప్రజానావ, ఖమ్మం:** సామాన్య ప్రజలు గృహ అవసరాల కోసం వినియోగించే వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం తాజాగా 29 రూపాయలు పెంచటాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొంతకాలం క్రితమే ఒకేసారి 60 రూపాయలు పెంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఇప్పుడు మళ్ళీ 29 రూపాయలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ధరలు పెరగకపోయినా, యుద్ధాన్ని సాకుగా చూపిస్తూ మొత్తం ఒక సిలిండర్‌పై 89 రూపాయలు పెంచడం కేవలం గ్యాస్ కంపెనీలకు దోచి పెట్టడానికేనని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ 89 రూపాయల పెంపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికలు ముగిసిన వెంటనే..**

ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచబోమని ప్రజలను నమ్మిం చిన బీజేపీ ప్రభుత్వం, ఎన్నికలు ముగిసిన వెంటనే నాలుగుసార్లు పెట్రో ల్, డీజిల్ ధరలను పెంచిందని దుయ్యబట్టారు. తాజాగా గ్యాస్ ధరలు పెంచడమే కాకుండా, రానున్న కొద్ది రోజుల్లోనే వంట గ్యాస్‌పై మరో 25 రూపాయలు పెంచేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇదే కాలం లో వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా 1300 రూపాయలు పెంచడంతో దాని ధర 3000 రూపాయలు దాటిందని, ఫలితంగా అన్ని ఆహార పదార్థాల ధరలతో పాటు గ్యాస్, పెట్రో ఆధారిత రవాణా ఛార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు లాభా లు కురిపిస్తూ, సామాన్య ప్రజలకు కడగండ్లు కలిగిస్తున్న కేంద్ర ప్రభు త్వానికి రాబోయే రోజుల్లో నిరసనల సెగ తగిలిస్తామని నున్నా నాగేశ్వర రావు హెచ్చరించారు.

# పాఠశాలల సంఖ్యను తగ్గించొద్దు

• డీటీఎఫ్ నేత తిరుపతి రెడ్డి

**ప్రజానావ, సిద్దిపేట:** ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే ఆలోచనను విరమించుకోవాలని డీటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అయన నంగునూరులో మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాలలను మూసివేయడం పరిష్కారం కాదన్నారు. నాణ్యమైన బోధన కోసం పాఠశాలల్లో తగు సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్య బలోపేతానికి బడ్జెట్ నిధులు పెంచాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచి,( ప్రభుత్వ పాఠశాలలను కుదిస్తామనడం సరైనది కాదన్నారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

- మెడికల్ బోర్డు తదితర సమస్యలపై సమ్మె నోటీసు

**ప్రజానావ, గోదావరిఖని:** సింగరేణి సంస్థలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి యాజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ సోమవారం సమ్మె నోటీసు జారీ చేసింది. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం ఇతర స మస్యలను పరిష్కరించక పోవడంతో విసిగి వేసారిన గుర్తింపు కార్మిక సంఘం చివరకు సమ్మె చేయడం తప్ప మరో మార్గం లేదని సమ్మె నోటీసు జారీ చేసింది.యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలోని నాయకుల సమ్మె నోటీసును అందజేశారు. కాగా ఎప్పటినుంచి సమ్మె చేయాలని విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఇదిలావుంటే సింగరేణి సంస్థలో వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని విజిలెన్స్ మారు పేర్ల సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 13న గోదావరిఖనిలో భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల కౌశిక్ హరి తెలిపారు. గోదావరిఖని పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకుండా డిపెండెంట్ ఉద్యోగాలను అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి గోదావరిఖని పట్టణంలోని విఠల్ నగర్ హనుమాన్ టెంపుల్ నుండి రామగుండం డివిజన్–1 జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేపట్టిన భారీ పాదయాత్ర ఉంటుందని చెప్పారు. ఈ పాదయాత్రకు పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికుల డిపెండెంట్లు హాజరు కావాలని నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. సీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థల 18వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాల ఇస్తే కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో ఎ లాంటి ఉద్యోగ అవకాశాల ఇవ్వకుండా మెడికల్ బోర్డు నిర్వహిం చకుండా కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. గతంలో డిపెండెంట్ ఉద్యోగాల పొందిన వారిపై విచారణ చేపడతామని చెప్ప డం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వైఖరితో ఉందనేది అర్థమవు తుందన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి అక్రమాల ఇతర అంశాలపై మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న పోరాటానికి మద్దతుగా స్థానికంగా సింగరేణి ఉద్యోగుల డిపెండెంట్ లకు ఉద్యోగ అవకాశాల కల్పించాలనే ఉద్దేశంతో ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మెడికల్ బోర్డు డిమాండ్‌తో పాటు విజిలెన్స్ సుల పేరిట ఉద్యోగాల ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న అంశంపై దీనికి తోడు మారుపేర్ల సమస్యతో ఉద్యోగాల లభించకుండా వేచి చూస్తున్న వారికి న్యాయం చేసేందుకు పోరాటం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీఎస్ నాయకుడు పర్లపల్లి రవి, బీఆర్ఎస్ నాయకుల జెవి రాజు, పున్నం, శశి కుమార్, వాసర్ల జోసెఫ్ తదితరుల పాల్గొన్నారు.

Singareni news



## బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

**ప్రజానావ, రామగుండం:** కొత్తగూడెం బదిలీ పై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ రామ్మోహన్ రావుకు, జిడికే 11 ఇంక్లైన్ మేనేజర్ మల్లేష్ వకీల్ పల్లి మైన్‌కు వెళుతున్న సందర్భంగా సోమవారం ఆర్ జి 1 జీఎం కార్యాలయంలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఆర్జీ–1జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రామ్మోహన్ రావుని శాలువాలు, పూలమాలలతో సన్మానించి, జ్ఞాపికలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ రామ్మోహన్ రావు ఆర్జీ1ఏరియా ఇంజనీర్‌గా అందించిన సేవలను కొనియాడారు. వారి నిబద్ధత, పనితీరు అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని తెలిపారు. ఎస్వోటు జీఎం చం ద్రశేఖర్, ఏజెంట్లు, చిలక శ్రీనివాస్, పివోరమేష్, నూతనంగా పదవి భాద్యత చేపట్టిన ఏరియా ఇంజనీర్ రాజాజి అధికారులు, పైడిశ్వర్, సురేష్, వేణు, వీరారెడ్డి అధికారుల సంఘం ప్రతినిధులు బి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈసెట్‌లో సింగరేణి పాలిటెక్నిక్ విద్యార్థుల సత్తా

**ప్రజానావ, నస్పూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తెలంగాణ, ఏపీ ఈసెట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను జీఎం మునిగంటి శ్రీనివాస్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ మైనింగ్ విభాగంలో శ్రీపతి ఆధిత్య తెలంగాణ ఈసెట్‌లో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాం కు సాధించగా, ఏపీ ఈసెట్‌లో అదే మైనింగ్ విభాగంలో బొడ్డు మినీక్ష స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడంతో పాటు 500లోపు ర్యాంకుల్లో 80 మంది, వెయ్యి లోపు 70 మంది ర్యాంకు లు సాధించి కళాశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చారన్నారు. మెకానికల్, మైనింగ్, సివిల్, సీఎస్ఈ, ఈఈఈ విభాగాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను జీఎం మెమెంటోలతో సత్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల కంటే సింగరేణి పాలిటెక్నిక్‌లో నాణ్యమైన విద్య అందుతోందని, రెండు రాష్ట్రాల ఈసెట్ ర్యాంకులే అందుకు నిదర్శనమని కొనియా డారు. సింగరేణి ఉద్యోగు లకే కాదు, ఈ ప్రాంత ప్రజలకు కూడా ఈ కళాశాల వరమని, ప్రస్తుతం జరుగుతున్న అడ్మిషన్లలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు సీటు పొంది బంగారు భవిష్య త్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ఈసెట్ ర్యాంకుల వివరా లతో రూ పొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఎస్ఓ టు జీఎం ఎన్. సత్య నారాయణ, డీజీ ఎంలు ఎస్. అనిల్ కు మార్, రాజన్న, ఎన్. డినీల్ కుమార్, ప్రిన్సిపల్ కుర్మ రాజేం దర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## భక్తులతో పోటెత్తిన భీమేశ్వరాలయం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన భీమేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన సోమవారం కావడం, మరోవైపు వేసవి స్కూల్, కాలేజీ సెలవులు ము గుస్తుండటంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజలు, నిత్య కల్యాణం, చండీహోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన వంటి వివిధ రకాల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలాఉంటే గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.

– ప్రజానావ, వేములవాడ

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- విద్యా శాఖ మంత్రి లేని తెలంగాణ రాష్ట్రం
- విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఏఐఎస్ఎఫ్ రాజన్న జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్

**ప్రజానావ, సిరిసిల్ల :** జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్మిక భవనంలో మీడియా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ..విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఇ)ను అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉల్లంఘిస్తూ, విద్యాసంస్థలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని వి మర్శించారు. విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు. అలాగే సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రతి ఒక్క ప్రైవేట్ స్కూల్లో 25 శాతం ఉచిత నిర్బంధ విద్య అందజేయాలని చట్టంలో ఉన్నా జిల్లాలో ఏ ఒక్క పాఠశాల కూడా అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల బస్సులకు అవసరమైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం



చేసి, నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టి, విద్యార్థుల హక్కులను కాపాడాలని, విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మలుచుకొని వ్యవహరిస్తున్నారన్నారు. కనీస వసతులు కల్పించకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి తరపున విజ్ఞప్తి చేస్తూ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బండారి చందు నాయకులు ఏనుగుల అరవింద్, సురేందర్, విష్ణు, అఖిల్, మహేష్ పాల్గొన్నారు.విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## చీటింగ్ కేసులో నిందితులు అరెస్ట్, రిమాండ్



**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్లలో నమోదైన చీటింగ్ కేసులో పర్సనల్ బాండ్‌పై విడుదలై కోర్టుకు హాజరుకాని నిందితులైన ఏనుగు పనింధర్, ఆడెపు రజితలను పోలీసులు పట్టుకుని పోలీసులు అరె స్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యా యమూర్తి వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సోమ వారం సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తేదీ 05–12–2025న నమోదైన చీటింగ్ కేసులో నిందితులను కోర్టులో హాజరుపరచగా, సూరిటీలు సమర్పించాలనే షరతుతో పర్సనల్ బాండ్‌పై విడుదల చేశారు. అయితే నిర్ణీత గడువులో సూరిటీలు సమర్పించక పోవడంతో పాటు గత ఆరు నెలలుగా కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో వారిపై నాన్–బెయిల బుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యు) జారీ అయింది. ఈ నేపథ్యంలో నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారిని జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ ఇద్దరిపై తప్పుడు షూరిటీలు చూపించి బెయిల్ పొందిన కేసు కూడా ప్రస్తుతం విచారణలో ఉందని పేర్కొన్నారు. కోర్టుల్లో సమర్పించే షూరిటీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, ఎవరైనా తప్పుడు షూరిటీలు సమర్పించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు.

## గ్రామాల వికాసమే లక్ష్యం

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

**ప్రజానావ, ఆదిలాబాద్:** గ్రామాల వికాసమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లాలోని నార్నూర్ మండలం కొత్తపల్లి (హెచ్) గ్రామంలో సర్పంచ్ చౌహాన్ దిగంబర్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ప్రత్యేక గ్రామసభల ద్వారా సమస్యల తెలుసుకుని దశలవారీగా పరి ష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వానాకాలం ప్రారంభం కా వడంతో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శుభ్రతతో సం పూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా, ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు సౌకర్యాల కల్పిస్తున్నామని వివరించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




- ప్రత్యేక వార్డు సభలో వైస్ చైర్మన్ దార్ల సందీప్

**ప్రజానావ, సిరిసిల్ల :** సుప్రీంకోర్టు నూతన గైడ్లైన్స్ ప్రకారం చెత్తను వేరు చేయాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గార్ల సందీప్ సూచించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం 34వ వార్డులో వైస్ చైర్మన్ దార్ల సందీప్ అధ్యక్షతన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా వార్డు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల నుండి కొత్త దరఖాస్తులను స్వీకరించారు. షీ టీం, ఎస్ఐ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పాల్గొన్న ఈ సభలో వైస్ చైర్మన్ మాట్లాడుతూ..రోడ్లపై చెత్త వేసే వారిపై కొత్త చట్టం ప్రకారం శిక్షలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రత గురించి మాట్లాడుతూ.. అమ్మాయిల వెంటపడే ఆకతాయిలపైన, ఆడవాళ్ళ రక్షణకై కఠిన చర్యలు ఉంటాయని, మహిళలు ఎలాంటి భయం లేకుండా షీ టీం సేవలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో బడిబాట ర్యాలీ, కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థతో ప్రత్యామ్నాయ విద్యుత్

- ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల జిల్లా సర్కిల్ ఎస్ఈ వేణుమాధవ్ వెల్లడి

**ప్రజానావ, సిరిసిల్ల:** వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టి వేణుమాధవ్ తెలిపారు. ఏదైనా ఒక సబ్‌స్టేషన్, లైన్‌లో వి ద్యుత్ సరఫరా నిలిచిపోయినా, ప్రకృతి వైపరీత్యాలు, గాలివానలు, వ రదలు, అత్యవసర మరమ్మతులు లేదా ఇతర సాంకేతిక కారణాల వ లన ఏర్పడే విద్యుత్ అంతరాయాలను నివారించడానికి వినియో గదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఆధునిక ఇంటర్‌లింక్ లైన్ (అనుసంధాన) వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

### అసలు ఏమిటి ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థ?

సాధారణంగా ఒక విద్యుత్ లైన్‌లో లోపం ఏర్పడితే ఆ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అయితే ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థ ద్వారా ఒక 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మరో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌తో, ఒక 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సమీపంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో, అలాగే ఒక 33 కేవీ లైన్‌ను మరో 33 కేవీ లైన్‌తో అనుసంధానం చేయడం జరుగుతుంది. దీని ఫ లితంగా ఒక మార్గంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భంలో వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్‌ను సరఫరా చేయగలుగుతారు. దీంతో వినియోగదారులకు విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో కూడా నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగుతుంది.

### సర్కిల్‌లో సాధించిన పురోగతి

సర్కిల్ పరిధిలోని 81 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో ఇంటర్‌లింకింగ్ లైన్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తిచేశామని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ వ్యవస్థ అమలుతో సిరిసిల్ల , తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వేముల వాడ, బోయినపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయాలు తగ్గాయని వివరించారు. అలాగే 23 చోట్ల 33 కేవీ లైన్ల మధ్య కూడా ఇంటర్‌లింకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీనివల్ల విద్యుత్ సరఫరాలో మరింత స్థిరత్వం సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ ఇంటర్‌లింక్ వ్యవస్థ ద్వారా విని యోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, ఏదైనా లైన్‌లో లోపం ఏర్పడిన



ప్పుడు లేదా నిర్వహణ పనులు చేపట్టాల్సిన సందర్భంలో ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్‌ను కొనసాగిస్తూ మరమ్మతులు సులభంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ వ్యవస్థను విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దశలవారీగా అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

# అణ్వాయుధ శక్తిగా భారత్ మరింత బలోపేతం

- దేశం వద్ద 190 అణు వార్‌హెడ్లు.. పాకిస్థాన్ కంటే 20 ఎక్కువ
- ఏడాదిలో 10 అణ్వాయుధాలు పెంచుకున్న భారత్
- రక్షణ వ్యయంలో ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచిన దేశం

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల నేపథ్యం లో అణ్వాయుధ సంపత్తి విస్తరణపై దేశాలు దృష్టి సారిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా తన వ్యూహాత్మక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంటున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది. స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ (సిప్రి) విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం, 2026 జనవరి నాటికి భారత్ వద్ద 190 అణు వార్‌హెడ్లు ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే దేశం తన అణ్వాయుధ నిల్వలను 10 వార్‌హెడ్ల మేర పెంచుకుంది. దీంతో పాకిస్థాన్‌తో పోలిస్తే భారత్ వద్ద 20 అణ్వాయుధాలు అధికంగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. భారత్‌కు ప్రధాన వ్యూహాత్మక ప్రత్యర్థిగా భావించే చైనా వద్ద ప్రస్తుతం 620 అణు వార్‌హెడ్లు ఉన్నాయని సిప్రి వెల్లడించింది. గత ఏడాదిలోనే చైనా మరో 20 అణు వార్‌హెడ్లను తన ఆయుధాగారంలో చేర్చుకున్నట్లు నివేదిక తెలిపింది. ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలు కలిగిన దేశాలుగా రష్యా, అమెరికా కొనసాగుతున్నాయి. రష్యా వద్ద 5,420 అణు వార్‌హెడ్లు ఉండగా, అమెరికా వద్ద 5,042 అణ్వాయుధాలు ఉన్నట్లు సిప్రి అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా అణ్వా యుధ సామర్థ్యం కలిగిన తొమ్మిది దేశాల వద్ద కలిపి 12 వేలకుపైగా అణు వార్‌హెడ్లు ఉన్నాయని నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఫ్రాన్స్ వద్ద 370, యునైటెడ్ కింగ్‌డమ్ వద్ద 225, ఇజ్రాయెల్ వద్ద 90, ఉత్తర కొరియా వద్ద 60 అణ్వాయుధాలు ఉన్నట్లు పేర్కొంది. రక్షణ రంగంలో భారత్ వ్యయం కూడా గణనీయంగా పెరుగుతోంది. 2025 సంవత్సరంలో భారత రక్షణ వ్య యం 92.1 బిలియన్ డాలర్లకు చేరిందని సిప్రి నివేదిక తెలిపింది. ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 8.9 శాతం అధికం. ఈ వ్యయంతో ప్రపం చంలో అత్యధిక రక్షణ ఖర్చు చేసే దేశాల జాబితా లో భారత్ ఐదో స్థానాన్ని దక్కించుకుంది. అలాగే 2021-2025 కాలంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రక్షణ దిగుమతుల్లో 8.2 శాతం వాటా భారత్‌దేనని నివేదిక వెల్లడించింది. భద్రతా సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో దేశం తన రక్షణ, అణు నిరోధక సామ ర్థ్యాలను విస్తరిస్తోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.




# ఘర్షణలతో పశ్చిమాసియా ఉద్రిక్తం

- ఆందోళన వ్యక్తం చేసిన భారత్
- తక్షణమే కాల్పులు నిలిపివేయాలని విజ్ఞప్తి




న్యూఢిల్లీ/టెహ్రాన్: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న పరస్పర దాడులతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే ఉద్రిక్తతలను తగ్గించుకుని, శాంతియుత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అన్ని పక్షాలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటనలో, పశ్చిమాసియాలో మళ్లీ హింసాత్మక పరిస్థితులు తలెత్తడం విచారకరమని పేర్కొంది. వంద రోజులకు పైగా కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ఇప్పటికే భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ఇంధన సరఫరాలపైనా తీవ్ర ప్రభావం పడుతోందని వెల్లడించింది. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిరపరాధ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూడాలని భారత్ అన్ని వర్గాలను కోరింది. అలాగే ప్రాంతీయ శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కారానికి రావాలని సూచించింది. మరోవైపు తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ఇరాన్, ఇజ్రాయెల్ తక్షణమే కాల్పులు నిలిపివేసి ఉద్రిక్తతలను తగ్గించాలని ఆయన తన సోషల్ మీడియా వేదిక ద్వారా కోరారు. ఇటీవల ప్రాంతీయ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ దాడులు ప్రారంభించగా, ఇజ్రాయెల్ కూడా ప్రతిదాడులకు దిగింది. ఇరాన్‌లోని కీలక మౌలిక సదుపాయాలు, చమురు సంబంధిత కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో పశ్చిమాసియా ప్రాంతంలో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

### తక్షణం ఇరాన్‌ను వీడండి

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక ప్రయాణ హెచ్చరిక జారీ చేసింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు అందుబాటులో ఉన్న రవాణా మార్గాలను వినియోగించుకుని వెంటనే ఆ దేశాన్ని వీడాలని సూచించింది. అలాగే తాజా పరిస్థితుల దృష్ట్యా భారత పౌరులు ఇరాన్‌కు ప్రయాణాలు చేయకుండా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత రాయబార కార్యాలయం విడుదల చేసిన అడ్వైజరీలో పశ్చిమాసియాలో భద్రతా పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొంది. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని భారతీయులకు సూచించింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియాలో ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి భారత్ పలుమార్లు ప్రయాణ సూచనలు జారీ చేసింది. యుద్ధ పరిస్థితులు నెలకొన్న తర్వాత ఇప్పటివరకు సుమారు 1,600 మందికి పైగా భారతీయులను ఇరాన్ నుంచి సురక్షితంగా స్వదేశానికి తరలించింది. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చి మాసియా దేశాల నుంచి దాదాపు ఆరు లక్షల మంది భారత పౌరులు భారత్‌కు తిరిగి వచ్చినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు మరింత తీవ్రతరమయ్యాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులు ప్రారంభించగా, ఇజ్రాయెల్ కూడా ఎదురుదాడులకు దిగింది. ఈ క్రమంలో టెహ్రాన్‌కు చెందిన మషహర్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ధ్రువీకరించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. దాడుల్లో ప్లాంట్‌కు భారీ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. నైరుతి ఇరాన్‌లో పెట్రోకెమికల్ ఉత్పత్తుల ఎగుమతులకు మషహర్ కాంప్లెక్స్ కీలక కేంద్రంగా గుర్తింపు పొందింది.

### భారతీయులున్న నౌకపై దాడి..

అంతర్జాతీయ ఇంధన రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగు తున్నాయి. ఇలాంటి సమయంలో జలసంధికి సమీపంలో ఒమన్ తీరంలో ఒక సరకు రవాణా నౌకపై సోమవారం డ్రోన్ దాడి జరిగి నట్లు తెలుస్తోంది. దాంతో అత్యవసర సహా యం కోసం నౌకలోని సిబ్బంది అభ్యర్థించినట్లు (ఎస్ఓఎస్) జాతీయ మీడియా కనాలు వెల్లడించాయి. పర్షియన్ గల్ఫ్‌లో పలావు దేశ జెండాతో వెళ్తోన్న నౌక ఒమన్ తీరానికి దగ్గరలో ఉన్నప్పుడు దాడి జరిగిందని ప్రాథమికంగా తెలుస్తోంది. అప్పుడు నౌకలో 24 మంది భారతీ యులున్నారని సమాచారం. ఆ దాడితో ఇంజిన్ దెబ్బతిన్నదని, నౌకకు రంధ్రం పడిందని, దాంతో సిబ్బంది ఎస్ఓ ఎస్ కాల్ పంపినట్లు కనిపిస్తోంది. ఆ ఓడలో పలువురు గాయపడ్డారని ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఇండియా (ఎఫ్ఎస్‌యూఐ) వెల్లడించింది. దాడిలో లైఫ్ బోట్లు కూడా దెబ్బతినడంతో తరలింపు ప్రక్రియ కూడా సంక్లిష్టమైనట్లు తెలుస్తోంది.

# మైనర్‌కు రహస్య ప్రసవం

- నవజాత శిశువు విక్రయ యత్నం కలకలం
- మాలేగావ్‌లో సంచలన ఘటన • రిటైర్డ్ వైద్యాధికారితో సహా 11మందిపై కేసు • పోక్సో, శిశు అక్రమ రవాణా కోణాల్లో దర్యాప్తు

ప్రజానావ, ముంబై: మహారాష్ట్రలోని మాలేగావ్ లో 16 ఏళ్ల మైనర్ బాలికకు రహస్యంగా సిజేరియన్ ప్రసవం నిర్వహించి, పుట్టిన నవజాత శిశువు ను విక్రయించేందుకు ప్రయత్నించారనే ఆరోపణ లు తీవ్ర సంచలనం సృష్టించాయి. ఈ ఘటనపై పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టగా, రిటైర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ డాంగేతో పాటు మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశారు. పోక్సో చట్టం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు 9 మందిని అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, జూన్ 12 వరకు పోలీసు కస్టడీకి రిమాండ్ విధించింది. దర్యాప్తులో భాగంగా మైనర్ బాలిక గర్భధారణ విషయాన్ని గోప్యంగా ఉంచి ప్రసవం నిర్వహించినట్లు ప్రాథ మికంగా గుర్తించినట్లు అధి కారులు తెలిపారు. అనంతరం నవజాత శిశువును విక్రయిం చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు రావడంతో, బాలల అక్రమ రవాణా కోణంలోనూ కేసును విచారిస్తు న్నారు. ప్రస్తుతం బాలిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, నవజాత శిశువు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు సమాచారం. కేసు దర్యాప్తును మహిళా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ పవార్ పర్యవేక్షిస్తున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# కూతురు నిశ్చితార్థం.. ప్రియుడితో తల్లి పెళ్లి!

- జల్గావ్ జిల్లాలో సంచలన ఘటన
- వాట్సాప్ స్టేటస్‌తో బయటపడిన వివాహం
- ఫొటోలు తొలగించాలని పోలీసులను ఆశ్రయించిన భర్త




ప్రజానావ, ముంబై: మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఓ కుటుంబంలో చోటుచేసుకున్న ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కూతురు నిశ్చితార్థానికి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో ఆమె తల్లి ఇంటి నుంచి వెళ్లిపోయి తన ప్రియుడిని వివాహం చేసుకోవడం కలకలం రేపింది. జిల్లాలోని జామ్నేర్ తాలూకాకు చెందిన మహిళ కొంతకాలంగా ఓ వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు సమాచారం. ఇదే సమయంలో కుటుంబ సభ్యులు కూతురు నిశ్చితార్థానికి ఏర్పాట్లు చేస్తుండగా, ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయి తన ప్రియుడితో వివాహం చేసుకుంది. అయితే ఈ విషయం మొదట కుటుంబ సభ్యులకు తెలియలేదు. అనంతరం మహిళను వివాహం చేసుకున్న వ్యక్తి వారి పెళ్లి ఫొటోలను వాట్సాప్ స్టేటస్‌లో ఉంచడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఫొటోలను చూసిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ భర్త జామ్నేర్ పోలీసులను ఆశ్రయించి, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఫొటోలు, స్టేటస్‌లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సంబంధిత వ్యక్తిని పిలిచి ఫొటోలను తొలగించాలని సూచించినట్లు సమాచారం. ఈ ఘటన జల్గావ్ జిల్లాలో సంచలనంగా మారగా, సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఏడుగురు దుర్మరణం, పలువురికి గాయాలు**

దుబాయ్: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు భారతీయ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరికొందరు తీవ్రంగా గాయపడగా, వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, సాంకేతిక లోపం కారణంగా ఓ ట్రక్కు రహదారిపై నిలిచిపోయింది. అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న మినీబస్సు వేగంగా వచ్చి ట్రక్కును ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఢీకొన్న ప్రభావంతో మినీబస్సు తీవ్రంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో భారతీయ కార్మికులు కూడా ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో మినీబస్సులో కార్మికులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ప్రమాదంలో గాయపడిన వారిని భారత రాయబార కార్యాలయ అధికారులు ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపింది. బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ప్రమాదానికి గల కారణాలపై స్థానిక అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కుప్పకూలిన ప్రైవేట్ జెట్

- అత్యవసర ల్యాండింగ్ చేస్తుండగా ప్రమాదం
- పైలట్, కో-పైలట్ మృతి

శాంటో డొమింగో: డొమినికన్ రిపబ్లిక్ రాజధానిలోని లా రొమానా అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఓ ప్రైవేట్ జెట్ కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంలో పైలట్, కో-పైలట్ మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. అయితే వారు విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు దర్యాప్తు చేస్తాయని అధికారులు వెల్లడించారు. విమానం కూలడానికి ముందు ఏం జరిగిందన్న విషయాన్ని తెలుసుకోవ డానికి ఫ్లైట్ డేటాను సమీక్షిస్తున్నారు. ఆ ప్రైవేట్ జెట్ ఎవరిది.. ఎక్కడికి వెళుతోందన్న విషయంపై ఇంకా సమాచారం అందలేదని.. దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

# ఉజ్వల సబ్సిడీకి భారీ కోత

- ఇక ఏడాదికి నాలుగు సిలిండర్లకే రాయితీ
- కేంద్రం కీలక నిర్ణయం
- కుటుంబాల సగటు వినియోగాన్ని దృష్టిలో పెట్టుకునే మార్పు: కేంద్రం




న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులకు అందిస్తున్న ఎల్పీజీ సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సబ్సిడీ వర్తించే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను మరింత తగ్గిస్తూ, ఇకపై ఏడాదికి కేవలం నాలుగు సిలిండర్లకే రాయితీ అందించాలని నిర్ణయించింది. పేద కుటుంబాలకు వంటగ్యాస్‌ను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో ఉజ్వల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద తొలుత ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్ల వరకు సబ్సిడీ కల్పించగా, గతేడాది ఆ సంఖ్యను తొమ్మిదికి తగ్గించింది. తాజాగా దాన్ని నాలుగుకు పరిమితం చేసింది. ఈ మార్పుపై పెట్రోలియం శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ మల్ ఖనూజ్ స్పందిస్తూ, కుటుంబాల సగటు గ్యాస్ వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలో ఒక్కో సిలిండర్‌పై రూ.200 చొప్పున సబ్సిడీని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారని, 2023లో ఆ మొత్తాన్ని రూ.300కు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఒక్కో సిలిండర్‌పై రూ.300 రాయితీ కొనసా గుతున్నప్పటికీ, నాలుగు సిలిండర్లకే పరిమితం కావడంతో ఏడాదికి గరిష్ఠంగా రూ.1,200 మాత్రమే సబ్సిడీ లభించనుంది. ఇక దేశంలో ఎల్పీజీ ధరలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యం లో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. గత మూడు నెలల్లో రెండు దఫాల్లో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర మొత్తం రూ.89 పెరగడంతో, ఢిల్లీలో సిలిండర్ ధర రూ.942కు చేరింది. అయితే ఉజ్వల పథకం లబ్ధిదారులు సబ్సిడీ అనంతరం రూ.642కే సిలిండర్‌ను పొం దుతున్నారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎల్పీజీ ధరలు తక్కువగా ఉన్నాయని ప్రవీణ్ మల్ ఖనూజ్ పేర్కొన్నారు. అంతేకాకుండా, ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై చమురు మార్కెటింగ్ సంస్థలు సుమారు రూ.700 వరకు భారం భరిస్తున్నాయని వెల్లడించారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**24 క్యారెట్ల ధర .1,51,690కు చేరిక**

న్యూఢిల్లీ : గత వారమంతా తగ్గిన బంగారం ధరల అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ.1000 మేర తగ్గింది. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,51,690కు పడిపోయింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధరలో రూ.1,040ల మేర కోత పడింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి డా రూ.950ల మేర తగ్గి రూ.1,39,050కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రూ.2.7 లక్షలగా ఉంది. విజయవాడలో కూడా దాదాపుగా ఇవే ధరల కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,490గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,700గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రూ. 1,51,690ల వద్ద కొనసాగుతుండగా 22 క్యారెట్ల పసిడి రూ.1,39,050ల వద్ద ట్రేడవుతోంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం (10గ్రాముల) ధర రూ. 1,51,840గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,39,200గా ఉంది. వివిధ నగరాల్లో కిలో వెండి ధర రూ.2.6 లక్షల నుంచి రూ.2.7 లక్షల మధ్య కొనసాగుతోంది.

# టీఎంసీలో భారీ చీలిక!

- రాజకీయంగా మమతకు గట్టి ఎదురుదెబ్బ
- ఎన్డీయేకు లోక్‌సభలో 20 మంది ఎంపీల మద్దతు
- స్పీకర్‌కు లేఖ అందజేసినరెబల్ వర్గం
- బెంగాల్‌లోనూ రెండు వర్గాలుగా విడిపోయిన తృణమూల్ శాసనసభ పక్షం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నట్లు వార్త లు వెలువడుతున్నాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో అంతర్గత విభేదాలు మరింత ముదురుతున్న నేపథ్యంలో, లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతు ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. టీఎంసీ ఎంపీ కకోలీ ఘోష్ నాయకత్వంలోని తిరుగు బాటు వర్గం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ సమర్పించినట్లు సమాచారం. ప్రజలు ఎన్నుకున్న కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆ వర్గం పేర్కొన్నట్లు తెలుస్తోంది. పార్టీ చీఫ్ విప్‌గా తన బాధ్యతల మేరకు తోటి ఎంపీలతో విస్తృతంగా చర్చించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కకోలీ ఘోష్ వెల్లడించినట్లు సమాచారం. అయితే ఈ పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ అధిష్ఠా నం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ చీలిక అధికా రికంగా ఖరారైతే, లోక్‌సభలో మమతా బెనర్జీ నేతృత్వం లోని టీఎంసీ బలం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర రాజకీయాల్లోనూ టీఎంసీకి పరిస్థి తులు అనుకూలంగా లేవని విశ్లేషకులు భావిస్తు న్నారు. బెంగాల్ శాసనసభలో ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు రెండు వర్గాలుగా విడిపోయినట్లు ప్ర చారం జరుగుతోంది. రితబ్రత బెనర్జీ నేతృత్వం లోని తిరుగుబాటు వర్గం తమదే అసలైన తృణ మూల్ కాంగ్రెస్ అని ప్రకటించుకున్నట్లు సమాచారం. ఈ వర్గంలో 58 మందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారని చెబుతున్నారు. మరోవైపు టీఎంసీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రాయ్ తన సభ్యత్వానికి రాజీనా మా చేయడం కూడా పార్టీలో నెలకొన్న అంతర్గత సంక్షోభానికి నిదర్శనంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో పశ్చిమ బెంగాల్ రాజకీయా లను మరింత వేడెక్కించే అవకాశముందని భావిస్తున్నారు.

### రెబల్ ఎంపీలపై ఆగ్రహం

టీఎంసీ రెబల్ ఎంపీలపై మరో ఎంపీ మహువా మొయిత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు 2024 ఎన్నికల్లో టీఎంసీ టిక్కెట్‌పై గెలిచారు. ప్రజా తీర్పు ఎన్డీయేకు అనుకూలంగా ఇవ్వలేదు. వీరందరూ తమ పదవులకు రాజీనామ చేసి.. బీజేపీ టికెట్‌పై పోటీ చేయండి. మీరు ఎంతటి గొప్ప వీరులో చూద్దాం అని సవాల్ చేశారు. అలాగే.. మరో ఎంపీ, మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్‌ను ఉద్దేశిస్తూ యూసఫ్ పఠాన్ గారూ.. అమిత్ షా మిమ్మల్ని పిలిచినందుకే మీరు ఢిల్లీకి వెళ్తున్నారా? కొంతైనా ధైర్యం ఉండాలి. మీరు టీమిండియా తరపున ఆడారు అని విమర్శించారు. ఇదిలాఉంటే యూసఫ్ పఠాన్ తిరుగుబాటు చేసిన ఎంపీల గ్రూపులో ఉన్నారా లేదా అనే విషయంలో మాత్రం ఇప్పటివరకు స్పష్టత రాలేదు.




# టీమిండియా రికార్డు విజయం

## అఫ్గాన్‌ను 300 పరుగుల తేడాతో ఓడించిన గిల్ సేన

- రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే కుప్పకూలిన ప్రత్యర్థి జట్టు
- మానవ్ సుతార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్

**చండీగఢ్:** అఫ్గానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత జట్టు ఇన్నింగ్స్‌తో పాటు 300 పరుగుల భారీ తేడాతో అఫ్గానిస్థాన్‌ను మట్టికరిపించింది. టెస్టు క్రికెట్‌లో పరుగుల పరంగా భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. మూడో రోజు 113/5 స్కోరుతో ఆటను కొనసాగించిన అఫ్గానిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకే ఆలౌటైంది. రహ్మత్ షా 60 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో భారత్‌కు 412 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం అఫ్గాన్‌ను ఫాలోఆన్ ఆడించిన భారత్ బౌలర్లు రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రత్యర్థిని చిత్తు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో అఫ్గానిస్థాన్ 112 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ సెదిఖుల్లా అటల్ 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రహ్మనుల్లా గుర్బాజ్ 24, రహ్మత్ షా 13 పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. గాయంతో బాధపడుతున్న షరాఫుద్దీన్ అష్రఫ్ బ్యాటింగ్‌కు రాకపోవడంతో అఫ్గాన్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. భారత బౌలర్లలో వాషింగ్టన్







సుందర్ 4 వికెట్లు, కుల్‌దీప్ యాదవ్ 3 వికెట్లు తీసి అఫ్గాన్ బ్యాటింగ్‌ను కుదేలు చేశారు. మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో అరంగేట్ర స్పిన్నర్ మానవ్ సుతార్ 6 వికెట్లతో మెరిసి మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు సాధించి మంచి సహకారం అందించాడు. ఇక భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 564/8 వద్ద డిక్లేర్ చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 126 పరుగులతో శతకం సాధించగా, కేఎల్ రాహుల్ 100 పరుగులతో ఆకట్టుకున్నాడు. సాయి సుదర్శన్ 81, రిషభ్ పంత్ 81, వాషింగ్టన్ సుందర్ అజేయంగా 52 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. మానవ్ సుతార్ 28, యశస్వి జైస్వాల్ 24, ధ్రువ్ జురెల్ 19 పరుగులు జోడించారు. బ్యాట్‌తోనూ, బంతితోనూ అద్భుత ప్రదర్శన చేసిన మానవ్ సుతార్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. మొత్తంగా అన్ని విభాగాల్లో ఆధిపత్యం



చెలాయించిన భారత్ అఫ్గానిస్థాన్‌పై రికార్డు స్థాయి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

### అతిపెద్ద ఇన్నింగ్స్ విజయం

టెస్టుల్లో భారత్‌కు ఇదే అతిపెద్ద ఇన్నింగ్స్ విజయం. 2018లో వెస్టిండీస్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్ 272 రన్స్‌తో గెలుపొందింది. ఇప్పటివరకు ఇదే అతిపెద్ద విజయంగా ఉండగా, తాజా ఈ మ్యాచ్ ఫలితం దాన్ని అధిగమించింది. మరోవైపు భారత్ గడ్డపై ఇది రెండో అతిపెద్ద టెస్ట్ విజయం. 1958లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్‌పై వెస్టిండీస్ ఇన్నింగ్స్ 336 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ రికార్డ్ ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది. తాజా ఫలితంతో టెస్ట్‌ల్లో అతిపెద్ద విజయం సాధించిన రెండో ఆసియా టీమ్‌గా టీమిండియా నిలిచింది. ఈ జాబితాలో భారత్ కంటే పాకిస్థాన్ ముందువరుసలో ఉంది. 2002లో లాహోర్‌లో న్యూజిలాండ్‌పై పాకిస్తాన్ ఇన్నింగ్స్ 324 పరుగుల తేడాతో గెలుపొందింది.

### ప్రోత్సాహక మ్యాచ్ మాత్రమే..

అఫ్గాన్‌పై సాధించిన భారీ విజయంతో భారత్‌కు ఒరిగేదేం లేదు. ఆల్‌టైమ్ రికార్డ్ విజయాన్ని అందుకున్నా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం ఏ మాత్రం మారదు. ఎందుకంటే ఈ మ్యాచ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగం కాదు. అఫ్గానిస్థాన్ క్రికెట్‌కు ప్రోత్సాహం అందించే ఉత్తిత్తి మ్యాచ్. దీంతో ఈ గెలుపుతో టీమిండియాకు ఉపయోగం లేకుండా పోయింది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్స్ టేబుల్‌లో ప్రస్తుతం భారత్ 48.15 విన్నింగ్ పర్సంటేజ్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఈ సైకిల్‌లో ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ 4 గెలిచి మరో నాలుగు ఓడింది. ఒక మ్యాచ్ డ్రా అయ్యింది. గతేడాది ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ సైకిల్‌ను ప్రారంభించిన భారత్.. ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై 2 టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. కానీ సొంతగడ్డపై సౌతాఫ్రికా చేతిలో 2-0తో క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ ఘోర పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానానికి పడిపోయింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ భారత్ కంటే ముందు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

### ఏడింటా గెలవాల్సిందే..

భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే ఇంకా 9 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రీలంకలో రెండు, న్యూజిలాండ్‌లో రెండు, సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల్లో తలపడాలి. ఫైనల్ రేసులో నిలవాలంటే 9 మ్యాచ్‌ల్లో కనీసం ఏడు గెలవాల్సిందే. న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా చివరిసారిగా 2009లో టెస్ట్ మ్యాచ్ గెలిచింది. అక్కడే జరిగే మ్యాచ్‌లు భారత జట్టుకు పెద్ద సవాల్‌గా మారనున్నాయి. ఈ 9 మ్యాచ్‌లకు సన్నాహకంగానే టీమిండియా అఫ్గాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది.

---

Business
బిజినెస్

# స్టాక్ మార్కెట్‌కు భారీ షాక్

## సెన్సెక్స్ 719 పాయింట్లు, నిఫ్టీ 244 పాయింట్లు పతనం

- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, పెరిగిన ముడిచమురు ధరల ప్రభావం
- ప్రపంచ మార్కెట్లలో బలహీన సంకేతాలతో మదుపర్లలో ఆందోళన



**ముంబై:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు వారాంతపు ట్రేడింగ్‌లో భారీ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. పశ్చిమాసియాలో తాజా భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదల, అమెరికాలో వడ్డీ రేట్లు మరింత పెరిగే అవకాశాలపై నెలకొన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో కీలక సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు గణనీయ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచే అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ గత ముగింపు 74,243.34 పాయింట్లతో పోలిస్తే 73,421.61 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. రోజంతా ఒడిదుడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీ ఒక దశలో 800 పాయింట్లకు పైగా నష్టపోయింది. మధ్యాహ్నం కొంతమేర కోలుకున్నప్పటికీ, చివరి గంటలో మళ్లీ విక్రయాల ఒత్తిడి పెరగడంతో 719.08 పాయింట్లు కోల్పోయి 73,524.26 వద్ద ముగిసింది. అదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 243.70 పాయింట్లు పతనమై 23,123 స్థాయికి చేరుకుంది. విదేశీ మారక మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.70 వద్ద కొనసాగింది. సెన్సెక్స్ సూచీలోని షేర్లలో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ట్రెంట్, ఇండిగో, రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రధానంగా నష్టపోగా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో నిలిచాయి.

### మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలు

పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. పరస్పర దాడులు కొనసాగుతాయన్న భయంతో పెట్టుబడిదారులు రిస్క్ ఆస్తుల నుంచి దూరంగా ఉండటానికి మొగ్గు చూపుతున్నారు. ఈ ప్రభావం ఆసియా మార్కెట్లపై స్పష్టంగా కనిపించగా, యూరప్ మార్కెట్లు కూడా నష్టాల్లోనే ట్రేడయ్యాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరగడం కూడా దేశీయ మార్కెట్‌ను దెబ్బతీసింది. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 96.95 డాలర్లకు చేరుకోవడంతో ఇంధన వ్యయాలు పెరిగే అవకాశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధిక చమురు ధరలు ద్రవ్యోల్బణ ఒత్తిడిని పెంచే అవకాశం ఉండటంతో మదుపర్లు జాగ్రత్త వైఖరిని అవలంబించారు. అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు 4,290 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, సురక్షిత పెట్టుబడుల వైపు పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు, పెరుగుతున్న ముడి చమురు ధరలు, వడ్డీ రేట్లపై ఆందోళనలు దేశీయ స్టాక్ మార్కెట్‌ను భారీ నష్టాల్లోకి నెట్టాయి.

# ఏఐ విప్లవం ప్రారంభమైంది



- ఎన్విడియా సీఈఓ హువాంగ్

**సియోల్:** కృత్రిమ మేధ (ఏఐ) రంగానికి సంబంధించిన టెక్నాలజీ షేర్లు ఇటీవలి కాలంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నప్పటికీ, దీర్ఘకాలికంగా ఈ రంగం భవిష్యత్తు అత్యంత ఆశాజనకంగా ఉందని ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం టెక్ స్టాక్స్‌లో కనిపిస్తున్న పతనాన్ని ప్రతికూల సంకేతంగా కాకుండా, పెట్టుబడిదారులకు లభించిన మంచి అవకాశంగా చూడాలని ఆయన సూచించారు. ఏఐ కంపెనీల విలువలపై మార్కెట్లో అనిశ్చితి పెరగడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత పెంచవచ్చన్న అంచనాలు టెక్నాలజీ రంగ షేర్లపై ప్రభావం చూపుతున్నాయి. ఎన్విడియాతో పాటు పలు చిప్ తయారీ సంస్థల షేర్లు కూడా ఇటీవల అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణకొరియా పర్యటనలో ఉన్న హువాంగ్‌కు ఏఐ స్టాక్స్ పతనం గురించి ప్రశ్న ఎదురైంది. దానికి స్పందించిన ఆయన, కృత్రిమ మేధ రంగం అభివృద్ధి ప్రయాణం ఇప్పుడే ప్రారంభ దశలో ఉందని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో కనిపిస్తున్న ధరల తగ్గుదల కారణంగా పెట్టుబడిదారులు నాణ్యమైన కంపెనీల షేర్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం పొందుతున్నారని అభిప్రాయపడ్డారు. ఈ రంగం భవిష్యత్తుపై పెట్టుబడిదారులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని సూచించారు.ఇంటర్నెట్ నేటి ప్రపంచంలో ప్రతి రంగానికి ఎంత కీలకమో, రాబోయే కాలంలో ఏఐ కూడా అంతే ప్రాధాన్యతను సంతరించుకుంటుందని హువాంగ్ పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపారాలు, విద్య, ఆరోగ్యం సహా అనేక రంగాల్లో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏఐ సేవల విస్తరణకు భారీ స్థాయిలో డేటా సెంటర్లు, అధిక సామర్థ్యమున్న చిప్‌లు అవసరమవుతాయని ఆయన తెలిపారు.

# జూలైలో 'జార్జ్ క్రిష్'

## శర్వానంద్‌కు జోడీగా అనంతిక?





హీరో శర్వానంద్, దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో రూపొందనున్న 'జార్జ్ క్రిష్' చిత్రం త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాకు సంబంధించిన తొలి షెడ్యూల్ జూలై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సమాచారం ప్రకారం, తొలి షెడ్యూల్‌లో కీలకమైన ఓపెనింగ్ సన్నివేశాలను చిత్రీకరించ నున్నారు. అనంతరం ఆగస్టులో నిర్వహించే రెండో షెడ్యూల్‌లో హీరో, హీరోయిన్‌లపై ప్రేమకథకు సంబం ధించిన సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా 'మ్యాడ్', '8 వసంతాలు' చిత్రాలతో గుర్తింపు పొందిన అనంతిక సనీల్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.ఇక దర్శకుడు శ్రీను వైట్లకు ఈ ప్రాజెక్ట్ కీలకంగా మారింది. ఇటీవల గోపీచంద్ హీరోగా తెరకెక్కించిన 'విశ్వం' చిత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోవడంతో, ఈసారి బలమైన కథతో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నారు. ఈ కథలో చిన్న వయసులో ఆవేశంతో చేసిన ఒక నిర్ణయం హీరో జీవి తాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాన్ని వినోదాత్మకంగా, భావోద్వేగాలతో మేళవించిపించను న్నట్లు సమాచారం. ఈ చి త్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది.





# జాన్వీని టార్గెట్ చేయొద్దు

'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోలింగ్ నేపథ్యంలో ప్రముఖ నటుడు జగపతిబాబు స్పందించారు. ఈ చిత్రంలో అప్పల సూరి పాత్రలో నటించిన ఆయన తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కళాకారులను వ్యక్తిగతంగా విమర్శించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. "రూ.300 కోట్లు ఖర్చు చేసి సినిమా తీసినా, రూ.300 పెట్టి చూసే ప్రేక్షకుల చేతుల్లోనే సినిమా భవిష్యత్తు ఉంటుంది. ప్రేక్షకుల అభిప్రాయాన్ని గౌరవించాలి. అయితే ఆర్టిస్టులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం మంచిది కాదు. జాన్వీ కపూర్ దర్శకుడు చెప్పిన విధంగానే తన పాత్రను పోషించింది. కొన్నిసార్లు కొన్ని పాత్రలు లేదా సన్నివేశాలు ప్రేక్షకులకు ఆశించిన స్థాయిలో నచ్చకపోవచ్చు. అందరి అభిరుచులు ఒకేలా ఉండవు. ఈ విషయంలో నేను జాన్వీకి అండగా ఉంటాను. ట్రోలింగ్ ద్వారా ఆమెను మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు" అని జగపతిబాబు అన్నారు. ఇక 'పెద్ది' చిత్రంలో తన పాత్రకు సంబంధించి కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా విడుదల అనంతరం ఓ ప్రముఖ దర్శకుడు తనకు ఫోన్ చేసి, "ఇంత గొప్ప పాత్ర పోషించినా ఎందుకు సరైన గుర్తింపు రావడం లేదు? ఇదే పాత్రను ఇతర భాషకు చెందిన నటుడు చేసి ఉంటే మరింతగా "ఏ పరిశ్రమలోనైనా ఇతర భాషల నటులకు ఎక్కువ గౌరవం దక్కుతుంది. నేను కన్నడ చిత్రాల్లో నటించినప్పుడు అక్కడ ఎంతో ఆదరణ లభించింది. 'పెద్ది' విడుదల తర్వాత దర్శకుడు బుచ్చిబాబును కూడా నేను ఇదే విషయంపై ప్రశ్నించాను. షూటింగ్ సమయంలో ప్రతి సన్నివేశానికి ప్రశంసలు లభించాయి. కానీ విడుదల తర్వాత నా పాత్ర గురించి పెద్దగా చర్చ జరగకపోవడం ఆశ్చర్యంగా అనిపించింది. ఈ సినిమా కోసం నేను ఎంతో కష్టపడ్డాను. అందుకే నా పాత్రకు తగిన గుర్తింపు రావాలని కోరుకుంటున్నాను" అని జగపతిబాబు పేర్కొన్నారు. 'పెద్ది' చిత్రానికి ఇంకా మరింత ఆదరణ లభించాల్సి ఉందని, ఆ నమ్మకం తనకు ఉందన్నారు.



# మండోదరిగా కాజల్

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ పౌరాణిక గాథలో స్టార్ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తుండగా, తాజాగా నటి కాజల్ అగర్వాల్ తన పాత్రపై స్పందించడం ఆసక్తిని మరింత పెంచింది.ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో, సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కన్నడ స్టార్ హీరో యశ్ రావణుడి పాత్రలో కనిపించ నుండగా, ఆయన సతీమణి మండోదరి పాత్రను కాజల్ అగర్వాల్ పోషిస్తున్నట్లు ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. తాజాగా ఓ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న కాజల్, ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు.'రామాయణ' వంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగం కావడం తన కెరీర్‌లోనే ప్రత్యేకమైన అనుభవమని కాజల్ పేర్కొన్నారు. ఈ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించేలా సినిమా రూపొందుతోందని తెలిపారు.

# వరుణ్ తేజ్ మూవీపై కొత్త ప్రచారం



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం 'కొరియన్ కనకరాజు'పై సినీ అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రచార గీతాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, తాజాగా ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. సినీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అంతేకాకుండా, జూన్ మూడో వారంలో సినిమా నుంచి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీంతో అభిమానులు తదుపరి అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సంగీత దర్శకుడు ఎస్. థమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. సినిమాలో వరుణ్ తేజ్ 'కనకరాజు' అనే విభిన్న పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ఆయన కొరియన్ భాషలో "నేను తిరిగొచ్చేశా" అని చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో కథలో కొరియన్ నేపథ్యం ఏమిటి? 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ వెనుక అసలు కథ ఏమిటి? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. కథలో కొరియన్ అంశాలు కీలకంగా ఉంటాయని, వాటిని వినోదాత్మకంగా మలిచారని చిత్రబృందం ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది. మరి ఈ సినిమా ప్రేక్షకులను ఎంత మేరకు అలరిస్తుందో చూడాలి.

# షూటింగ్ ముగిసిన వెంటనే ఇంటికి..



ప్రముఖ నటుడు మాధవన్ తన వైవాహిక జీవితంపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తన వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్న ఆయన, కుటుంబ బంధాలు, భార్యతో అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జూన్ 6న వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాధవన్ మాట్లాడుతూ, తాను ఎప్పుడూ తన భార్య సరితకు నిజాయితీగా ఉన్నానని తెలిపారు. సినీ పరిశ్రమలో ఎంతోమంది అందమైన నటీమణులతో కలిసి పనిచేసినా, కుటుంబం విషయం లో తనకు ఎలాంటి సందిగ్ధత లేదని చెప్పారు. "కుటుంబ సభ్యులతో ఆనందంగా ఎలా జీవించాలో మా పూర్వీకుల నుంచే నేర్చుకున్నాను. భార్య పట్ల విధేయతతో ఉండటం మా కుటుంబ సంస్కృతిలో భాగం. నేను గ్లామర్ ప్రపంచంలో పనిచేస్తున్నా, షూటింగ్ పూర్తయ్యాక ఇంటికి వెళ్లి నా భార్యతో సమయం గడపడం నాకు ఎంతో ప్రశాంతతను ఇస్తుంది. నేను భార్యకు భయపడే సాధారణ మధ్యతరగతి వ్యక్తినే" అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. ఇంట్లో ఆర్థిక వ్యవహారాలన్నీ తన భార్య సరితే చూసుకుంటుందని మాధవన్ వెల్లడించారు. తన ఫోన్ నిర్వహణ నుంచి బ్యాంక్ లావాదేవీల వరకు అనేక విషయాల్లో ఆమె కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. తన కెరీర్ ప్రారంభ దశలో హీరోగా గుర్తింపు పొందుతున్న సమయంలో, పెళ్లైన విషయాన్ని రహస్యంగా ఉంచాలని కొందరు సూచించారని మాధవన్ గుర్తు చేసుకున్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. **RNI NO: TELTEL/2023/87657**